Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

సంపుటి :1 సంచిక: 132 హైదరాబాద్ మంగళవారం 23 -01 - 2024 పేజీలు: 8 రూ.4/-






# మన దేశ సంస్కృతికి రాముడే మూలం: మోడీ



**తెలంగాణ వీణ/అయోధ్య**

రామనామం భారత దేశ ప్రజల కణకణంలో నిండి ఉందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. రామ భక్తులంతా ఆనంద పరశంలో మునిగి తేలుతున్నారన్నారు. అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ పురష్కారం నిర్వహించిన సందర్భంగా మోడీ ప్రసంగించారు. 2020 జనవరి 22 సాధారణ తేదీ కాదని, కొత్త కాలచక్రానికి ప్రతీక అని కొనియాడారు. ఇవాళ మన శ్రీరాముడు మళ్లీ వచ్చాడని, ఎన్నో బలిదానాలు, త్యాగాల తరువాత మన రాముడు వచ్చాడని, ఈ శుభ గడియాల్లో ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గర్భగుడిలో ఇప్పుడే ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించామని మోడీ పేర్కొన్నారు. మన బాలరాముడు ఇక నుంచి టెంట్‌లో ఉండాల్సిన అవసరం లేదని, మన రామ్‌లల్లా ఇకనుంచి మందిరంలో ఉంటారని చెప్పారు.బానిస మనస్తత్వం వదిలి సగర్వంగా తలెత్తుకొని చూస్తున్నామని, ఈ సమయానికి పరిపూర్ణ దివ్యత్వం ఉందని, పవిత్రమైన అయోధ్యాపురికి శిరసు వంచి నమస్కరిస్తున్నామని, ఈ కార్యం ఆలస్య మైనందుకు క్షమించమని రాముడిని వేడు కుంటున్నామ న్నారు. ఈ క్షణం కోసం అయోధ్య ప్రజలు వందల ఏళ్లుగా నిరీక్షిస్తు న్నారని, స్వా తంత్ర్యం వచ్చాక కూడా దశాబ్ధాల పాటు న్యాయం పోరాటం చేశామని, ఇవాళ దేశమంతా దీపావళి జరుపుకుంటోందని, ఈ రాత్రికి ప్రతి ఇంటా దీపాలు వెలగాలని మోడీ కోరారు. ఈ శుభ గడియల కోసం 11 రోజులు దీక్షలు చేశామని, ఎపిలోని లేపాక్షిలో ప్రత్యేక పూజలు నిర్వహించామని, సాగర్ నుంచి సరయూ వరకు రామనామం జపించామన్నారు.

## కెటిఆర్ నయా లుక్

# అదుర్స్..!



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ హెయిర్ స్టయిల్ ఎప్పుడూ సింపుల్‌గా ఉంటుంది. కానీ ఇప్పుడు ఆయన కొత్త స్టయిల్‌లో దర్శనమిచ్చారు. జుట్టు, గడ్డం పెంచుకుని కొత్త లుక్‌లో సూపర్ హీరోలా కనిపిస్తున్నారు. ఈ కొత్త లుక్‌లో ఉన్న ఫొటోను కెటిఆరే స్వయంగా ట్వీట్ చేశారు. అయితే, అది ఆయన ఒరిజినల్ ఫొటో కాదు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఓ వీరాభిమాని కెటిఆర్ ఫొటోను పొడవాటి జుట్టు, గడ్డంతో ఎడిట్ చేసి ఆయనకే పంపించాడట. ఆ ఫొటో బాగా నచ్చడంతో కెటిఆర్ దానిని తన అధికారిక ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు.'బీఆర్ఎస్ పార్టీని అమితంగా ప్రేమించే ఓ వీరాభిమాని ఎడిట్ చేసి పంపిన నా ఫొటోను ట్వీట్ చేస్తున్నా' అనే క్యాప్షన్ ఇస్తూ కెటిఆర్ ఆ ఫొటోను షేర్ చేశారు. దాని కింద 'నా జుట్టు, గడ్డం నేనే ఇలా పెంచుకున్నా' అని ఓ లైన్ రాశారు. దానికి నవ్వుతున్న ఎమోజీని ఆడ్ చేశారు. కెటిఆర్ చేసిన ఈ ట్వీట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కాగా, అభిమాని ఎడిట్ చేసిన పంపిన ఫొటోలో కెటిఆర్ లుక్ అదిరింది. దాని కింద 'కెటిఆర్' అని ఇంగ్లిష్‌లో పెద్ద అక్షరాలతో రాశారు. పేరు కింద 'ది కమ్ బ్యాక్ ఈజ్ ఆల్వేస్ స్ట్రాంగర్ దేన్ ది సెట్ బ్యాక్' అనే కొటేషన్‌ను జతచేశారు.

# 5 శతాబ్దాల నిరీక్షణ, కల సాఫల్యం: అమిత్ షా



**తెలంగాణ వీణ/హైదరాబాద్/న్యూఢిల్లీ :** అయోధ్య లో రామ్ మందిర్ ప్రాణ ప్రతిష్ఠతో ఐదు శతాబ్దాల నిరీక్షణ, కల సోమవారం సఫలం అయ్యాయని కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా వెల్లడించారు. ఈ క్షణం కోసం నిరీక్షిస్తూ అనేక తరాలవారు ఎన్నో త్యాగాలు చేశారని, శ్రీ రామ జన్మభూమిలో తిరిగి ఆలయాన్ని నిర్మించాలన్న సంకల్పాన్ని ఏ 'భయమూ, బెదరింపూ' అడ్డుకోజాలవని అమిత్ షా స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో ఈ సంకల్పం నెరవేరిందని, ఇందుకు తాను మనస్ఫూర్తిగా ఆయనకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అమిత్ షా 'ఎక్స్'లో ఒక సందేశంలో పేర్కొన్నారు. 'ఈ శుభ సందర్భంలో శతాబ్దాల తరబడి ఈ ఉద్యమాన్ని, దృఢ నిశ్చయాన్ని కొనసాగించిన, పెక్కు అవమానాలను. చిత్రవధలను సహించిన, ధర్మ పథాన్ని వీడని మహామహులు అందరినీ నేను గౌరవిస్తున్నాను' అని మంత్రి తెలిపారు.'విశ్వ హిందూ పరిషత్, వేలాది మంది మహా సాధువులు, అసంఖ్యాక ప్రముఖ, సాధారణ వ్యక్తుల ఉద్యమం వల్ల ఈరోజు ఆనందకర, విజయవంతమైన ఫలితం వచ్చింది' అని అమిత్ షా పేర్కొన్నారు. ఆయన ఢిల్లీలోని బిర్లా మందిర్‌లో సోమవారం పూజ జరిపారు. భారీ శ్రీ రామ జన్మభూమి ఆలయం ఏళ్ల తరబడి 'చెక్కుచెదరని శాశ్వత సంస్కృతికి విశిష్ఠ చిహ్నంగా కొనసాగుతుందని అమిత్ షా అన్నారు. 'ఐదు శతాబ్దాల నిరీక్షణ, కల ఈ రోజు సాఫల్యమైంది. కోట్లాది మంది రామ భక్తులకు చిరస్మరణీయ దినం. ఈ రోజు మన రామ్ లలాల తన బృహత్ ఆలయంలో ఆశీనుడైనప్పుడు అసంఖ్యాక రామ భక్తుల వలె నేనూ భావోద్వేగాలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నాను. మాటల్లో వ్యక్తీకరించలేని అనుభూతి ఇది' అని అమిత్ షా అన్నారు. అయోధ్య ఆలయంలో కొత్త రామ్ లల్లా విగ్రహానికి ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో సోమవారం ప్రాణ ప్రతిష్ఠ జరిగింది. ఆ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా లక్షలాది మంది తమ ఇళ్లలో, ఆలయాల్లో టెలివిజన్‌లో వీక్షించారు.

## గుడిలోనికి రాకుండా

# అడ్డుకున్నారు: రాహుల్



**తెలంగాణ వీణ/గౌహతి:** దేవాలయంలోకి రాకుండా తనను అడ్డుకున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపణలు చేశారు. భారత్ జోడో న్యాయ యాత్రలో భాగంగా రాహుల్ అస్సోంలోని నగావ్ జిల్లాలో పర్యటిస్తున్నారు. తనని అడ్డుకోవటానికి గల కారణం ఏంటని అస్సాం ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దేవాలయంలోనికి ఎవరు ప్రవేశించాలనేది ప్రధాని మోడీ నిర్ణయిస్తున్నారని విమర్శలు గుప్పించారు. తాను ఆలయాన్ని దర్శించుకోలేనంత తప్పు ఏం చేశానని ప్రశ్నించారు. ప్రార్థనలు చేయడానికి బతద్రవ సత్ర ఆలయానికి వచ్చానని, గొడవలు సృష్టించడానికి కాదని రాహుల్ హితువు పలికారు. జోడో యాత్ర మార్గం పునరాలోచించుకోవాలని రాహుల్‌కు అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ కోరారు. అయోధ్య బాలరాముని ప్రాణప్రతిష్ట సందర్భంగా గొడవలు జరిగే అవకాశం ఉందని అస్సాం సిఎం ఆందోళన వ్యక్తం చేశారు. అస్సాంలోని 17 జిల్లాల మీదుగా రాహుల్ యాత్ర కొనసాగనుంది. 15వ శతాబ్ధిని చెందిన సాధువు శ్రీమంత శంకరదేవ జన్మస్థలం బతద్రవ సత్ర.

## ఈ ఫోటో వెనక పెద్ద కథే ఉంది!



**తెలంగాణ వీణ/అయోధ్య:** అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి బిగ్ బి అమితాబ్ బచ్చన్ తన కుమారుడు అభిషేక్ తో కలసి హాజరయ్యారు. అయితే ఆయన అయోధ్యకు బయల్దేరేముందు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసిన ఓ ఫోటో ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ ఫోటోలో చాలామంది బాలీవుడ్ ప్రముఖులు ఉన్నారు. అమితాబ్ మైక్ లో మాట్లాడుతుండగా, షమ్మీ కపూర్, రేఖ, మహమూద్, రణధీర్ కపూర్, రాజ్ కపూర్, మ్యూజిక్ డైరెక్టర్ కల్యాణ్ జీ, వినోద్ ఖన్నా తదితరులు వేదికపై ఉన్నారు. ఫోటోను పోస్ట్ చేసిన అమితాబ్ 'ఈ ఫోటో వెనక చాలా పెద్ద కథే ఉంది.సమయం వచ్చినప్పుడు చెబుతా' అంటూ కామెంట్ చేశారు. ఇప్పుడు నెటిజన్లు ఈ ఫోటో వెనక ఏం కథ ఉండి ఉంటుందని ఆరా తీయడం మొదలుపెట్టారు. ఇదిలాఉంటే అయోధ్యలో అమితాబ్ తనకు ఎదురుపడిన కొందరు ప్రముఖులతో ముచ్చటిస్తూ కనిపించారు. నటుడు అరుణ్ గోవిల్ తో ఆయన కొద్దిసేపు మాట్లాడారు. టెలివిజన్‌లో ఒకప్పుడు అభిమానులను ఉర్రూతలూగించిన 'రామాయణ్' సీరియల్ లో రాముడిగా అరుణ్ గోవిల్ నటించారు. ఆ తర్వాత బీజేపీ ఎంపీ రవిశంకర్ మిశ్రాతోను, పారిశ్రామికవేత్త అనిల్ అంబానీతోనూ అమితాబ్ కాసేపు మాట్లాడారు.బిగ్ బీ తాజా చిత్రాల విషయానికొస్తే, ప్రభాస్ నటిస్తున్న కల్కి 2989 ఏడి మూవీలో ఆయన ఒక ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ఇందులో దీపిక పదుకొనే కూడా నటిస్తున్నారు. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందుతున్న కల్కి మూవీని మే9న విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. అమితాబ్ సెక్షన్ 84 అనే మూవీలోనూ నటిస్తున్నారు.

## సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో సైనిక స్కూల్ ఏర్పాటుకు ప్రతిపాదనలు



**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో కొత్త సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ సర్కార్ భావిస్తోంది. అక్కడ పాఠశాలను నెలకొల్పేందుకు సిఎం రేవంత్ రెడ్డి ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను సిఎం రేవంత్ ఇటీవల కలిసి వినతిపత్రం అందజేశారు. సైనిక్ స్కూల్‌ను మంజూరు చేయడంతోపాటు పాఠశాలకు అవసరమైన 50 ఎకరాల స్థలాన్ని కూడా కేటాయించాలని, అందుకు బదులుగా వేరే చోట రక్షణ శాఖకు స్థలం ఇస్తామని మంత్రి వద్ద ప్రతిపాదించినట్లు సమాచారం.కేంద్రం కూడా సుముఖంగా ఉండటంతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి విద్యాశాఖ అధికారులతో చర్చించారు. పూర్తిస్థాయి గురుకులం తరహాలోనే కొత్త సైనిక పాఠశాలలను ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఇందుకు కేంద్రానికి సమర్పించేందుకు అధికారులు ప్రతిపాదనలు రూపొందిస్తున్నారు. ఆరేళ్ల క్రితం వరంగల్‌కు సైనిక్ స్కూల్ మంజూరు కాగా ఆనాడు స్థలం కాకుండా రూ.100 కోట్ల బడ్జెట్ అవసరమవుతుందని అధికారులు అంచనా వేశారు. ఇప్పుడు అది ఇంకా పెరగొచ్చని భావిస్తున్నారు.

## ఎంఎల్‌సి కవిత వినతి విడ్డూరంగా ఉంది

**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ప్రతిష్టించాలంటూ బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి కవిత చేసిన వినతిపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. ఈ వ్యవహారానికి సంబంధించి ఎక్స్ (ట్విట్టర్) వేదికగా కవితకు మంత్రి కౌంటర్ ఇచ్చారు. మహెూన్నతుడు మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని అసెంబ్లీలో ప్రతిష్టించాలని ఎమ్మెల్సీ కవిత కోర డం విడ్డూరంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు యాదికి రాలేదా అని ఆయన ప్రశ్నించారు. మహాత్మా జ్యోతిరావు పూలే తమకు సర్వదా స్మరణీ యుడు అని చెప్పుకొచ్చారు. "అణగారిన జీవితాల్లో వెలుగుల దారులు పంచిన మహెూన్నతుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని, ఆ మహనీ యుడి విగ్ర హం అసెంబ్లీలో ప్రతిష్టించాలని మీరు కోరడం మరీ విడ్డూరంగా ఉందన్నారు. అణచివేతకు వ్య తిరేకంగా పూలే చేసిన పోరాటమే మా ప్రభుత్వానికి ఆదర్శమన్నారు.



## మేడిగడ్డలో భారీ స్కాం, మరమ్మతులు చేసినా గ్యారెంటీ లేదు: విజిలెన్స్ శాఖ సంచలన రిపోర్టు

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** గత (బీఆర్ఎస్) ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజీ వ్యవహారం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాశంగా మారిన విషయం తెలిసిందే. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ ఎత్తున అవినీతి జరిగిందని.. దానికి నిదర్శనమే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవటమంటూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపించింది. కేవలం ఆరోపించటమే కాకుండా మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజీపై విజిలెన్స్ విచారణకు రేవంత్ సర్కార్ ఆదేశాలు కూడా జారీ చేసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు.. రంగంలోకి దిగిన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్ మెంట్ క్షేత్రస్థాయిలోకి వెళ్లి.. డ్యామేజ్ అయిన మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించి.. సంచలన రిపోర్ట్ సిద్ధం చేసింది.మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో పెద్ద ఎత్తున



కుంభకోణం జరిగినట్లు విజిలెన్స్ శాఖ తేల్చింది. మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణం పేరుతో రూ.3,200 కోట్ల ప్రజాధనాన్ని వృధా చేసినట్టు నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. మేడిగడ్డ బ్యారేజీలో మొత్తం 11 పిల్లర్లు డ్యామేజ్ అయినట్లు అధికారులు తేల్చినట్టు సమాచారం. బ్యారేజీకి మరమ్మతులు చేసినంత మాత్రాన మొత్తం బ్యారేజీకు గ్యారెంటీ లేదని రిపోర్టులో వెల్లడించినట్లు తెలుస్తోంది. వరద ఉద్ధృతిని అంచనా వేయకుండానే మేడిగడ్డ బ్యారేజీని డిజైన్ చేశారని.. ఈ బ్యారేజీ కుంగడం అకస్మాత్తుగా జరిగింది కాదని గుర్తించినట్లు సమాచారం.మేడిగడ్డ బ్యారేజీ లోకేషన్, డిజైన్, నిర్మాణం, నాణ్యత, నిర్వహణ వరకు అంతా గందరగోళంగానే ఉందని అధికారులు తేల్చినట్టు సమాచారం. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరు దోషులేనని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ మధ్యంతర నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. అయితే.. ఈ మధ్యంతర నివేదికను వారం రోజుల్లో రేవంత్ సర్కారుకు సమర్పించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం

## సెంటిమెంట్‌ను ఫాలో అవుతోన్న రేవంత్.. మళ్లీ అక్కడి నుంచే మొదలు

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చాటిన కాంగ్రెస్.. నెక్స్ట్ పార్లమెంట్ ఎన్నికల్లో ఫోకస్ పెట్టింది. ఈ ఏప్రిల్‌నే పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ విడదలకానుందనే ఊహాగానాల నేపథ్యంలో ఎన్నికలకు సమాయత్తమవుతోంది. ఈ నెల 26 నుంచి సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల టూర్ మొదలు పెట్టనున్నారు. అన్ని జిల్లాల్లోనూ సీఎం పర్యటన ఉండేలా షెడ్యూల్ రూపొందిస్తున్నారు. 17 పార్లమెంట్ సెగ్మెంట్‌ల ఇన్‌ఛార్జ్ మంత్రులు, అబ్జర్వర్లతో సీఎం వరుస సమీక్షలు నిర్వహించనున్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో వ్యవహరించాల్సిన వ్యూహాలపై వారికి దిశానిర్దేశం చేయనున్నారు.అయితే సీఎం రేవంత్ తనకు కలిసొచ్చిన, సెంటిమెంట్‌గా భావిస్తున్న ఇంద్రవెల్లి నుంచి పార్లమెంట్ ఎన్నికల సన్నహాక సమావేశాలు ప్రారంభించాలని భావిస్తున్నారట. అక్కడ్నుంచి మ్నెదలు పెడితే ఇక తిరుగుండదనే భావనలో ఆయన ఉన్నారనదే పార్టీ వర్గాల టాక్. రేవంత్ రెడ్డి తెలంగాణ పీసీసీ చీఫ్‌గా పదవి చేపట్టిన తర్వాత తొలి బహిరంగ సమావేశాన్ని ఇంద్రవెల్లిలో నిర్వహించారు. 9 ఆగస్టు 2021లో దళిత, ఆదివాసీ ఆత్మగౌరవ సభ పేరిట బహిరంగ సమావేశాన్ని ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిన ఆవశ్యకతను రేవంత్ ప్రజలకు వివరించారు.ఆ తర్వాత పీసీసీ హెూదాలో చేపట్టిన అన్ని కార్యక్రమాలు, సభలు, సమావేశాలు విజయవంతం కాగా, ఇటీవల జరిగిన ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో రేవంత్ తెలంగాణ రెండో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ నేపథ్యంలో ఇంద్రవెల్లిని రేవంత్ సెంటిమెంట్‌గా భావిస్తున్నారు. ఆ సభతోనే సీఎం హెూదాలోనూ ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలో సభ పెట్టాలని రేవంత్ నిర్ణయం తీసుకున్నారట.అక్కడ అమరుల స్మారక స్మృతి వనం ఏర్పాటు కోసం శంకుస్థాపన చేయడమే కాకుండా.. సీఎం హెూదాలో మ్నెదటి బహిరంగ సభను అక్కడే నిర్వహించనున్నారు. పీసీసీ చీఫ్ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు ఇంద్రవెల్లి ఇచ్చిన



మనోస్థైర్యం, సీఎం పదవిలోనూ ఇవ్వాలని రేవంత్ సెంటిమెంట్‌గా ఫీలవుతున్నట్లు సమాచారం. దీనిలో భాగంగానే మ్నెదటి బహిరంగ సభను అక్కడ నిర్వహించనున్నట్లు తెలిసింది. అయితే ఈ సభపై ప్రభుత్వ, పార్టీ వర్గాల నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

## తెలంగాణ ఆసరా పెన్షన్లు... రెండ్రోజుల్లో ఖాతాల్లోకి నగదు

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** తెలంగాణలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు దిశగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే మహాలక్ష్మీ పథకం కింద మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పిస్తున్నారు. చేయూత పథకంలో భాగంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచారు. మిగిలిన గ్యారంటీల అమలుకు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాపాలన పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహంచి.. ప్రజల నుంచి అప్లికేషన్లు స్వీకరించగా..ప్రస్తుతం డేటా ఎంట్రీ ప్రాసెస్ జరుగుతోంది.ఇక ఈనెల ఆసరా పెన్షన్లు ఇవ్వాల్సి ఉంది. వాటి కోసం వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు ఆశగా ఎదురుచూస్తున్నారు. గత ప్రభుత్వం సాధారణ పింఛను రూ.2,016, దివ్యాంగ పింఛను రూ.3,016 గా ఇచ్చింది. అయితే కాంగ్రెస్ మాత్రం తాము అధికారంలోకి వస్తే.. సాధారణ పింఛను రూ.4,000, దివ్యాంగ పింఛనును రూ.6,000 చేస్తామని ప్రకటించింది. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలోకి రావటంతో.. తమకు కొత్త పెన్షన్ వస్తుందని చాలా మంది భావిస్తున్నారు. ఈ




నెల నుంచి ప్రభుత్వం తమకు పెన్షన్ పెంపు ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్రంలో ప్రస్తుతం 15,98,729 మంది వృద్ధులు, 15,60,707 మంది వితంతువులు, దివ్యాంగులు 5,03,613 మంది , బీడీ కార్మికులు 4,24,585 మంది, ఒంటరి మహిళలు 1,42,394, గీత కార్మికులు 65,307, చేనేత కార్మికులు 37,145, హెచ్ఐవీ బాధితులు 35,998.. ఇలా వివిధ వర్గాలవారు మొత్తం 43,96,667 మంది పింఛన్లు తీసుకుంటుంటున్నారు. ఈ పెన్షన్ల అమలు కోసం ప్రతినెలా రూ.వెయ్యి కోట్లు ఖర్చవుతోంది.అయితే ఈనెల మాత్రం పాత పద్ధతిలోనే పెన్షన్లు ఇచ్చే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ ఇచ్చిన హామీ ఎప్పటి నుంచి నెరవేరుతుందనే స్పష్టత లేనందున పాత తరహాలోనే పింఛన్లను విడుదల చేయనున్నారు. విధివిదానాలు ఖరారు చేయనుందున పాతపెన్షన్లే ఇవ్వనున్నట్లు తెలిసింది. ఆసరా పింఛన్లను ఈ నెలలో పాత పంథాలోనే విడుదల చేసేందుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఒకట్రెండు రోజుల్లో లబ్ధిదారుల ఖాతాల్లో సొమ్ములు జమ చేయనున్నారు. కాగా, కొత్త పింఛన్ల కోసం తాజాగా 24.84 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఇప్పటికే 44 లక్షల మంది పింఛనుదారులు ఉండగా.. కొత్తవాటిని ఆమోదిస్తే ఆ సంఖ్య 69 లక్షలకు చేరే అవకాశం ఉంది.

## రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ అభివృద్ధికి తమ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుంది...

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ అభివృద్ధికి తమ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. నేడు డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ తెలంగాణా విభాగం ప్రతినిధి బృందం కలిసింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ మరింత అభివృద్ధి చెందేందుకు పలు సూచనలు, ప్రతిపాదనలను ఈ బృందం ఉప ముఖ్యమంత్రికి అందచేసింది. రాష్ట్ర ఖజానాకు పెద్ద ఎత్తున ఆదాయ మార్గాలు తెచ్చే వెల్త్ క్రియేటర్లను ఏమాత్రం ఇబ్బంది పెట్టమని, వారు ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చేందుకు తగు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. థేమ్స్ నది మాదిరిగా మూసీ నది పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని సంకల్పించామని, దీనితో పాటు రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం వల్ల హైదరాబాద్ నగరం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మూసీ నది శుద్ధితో సుందరీకరణ జరిగి, పర్యాటకం అభివృద్ధి చెందుతుందని, మరిన్ని ఫుడ్ కోర్టులు,ఎంటర్టైన్ మెంట్ ఈవెంట్లు జరిగే అవకాశం ఉందని తద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు హైదరాబాద్ ప్రధాన శక్తి గా మారుతుందని తెలిపారు. హైదరాబాద్ నగరాన్ని కాలుష్య రహిత నగరంగా మార్చడానికి శివారు ప్రాంతాల్లో ఇండస్ట్రియల్, ఫార్మా క్లస్టర్లను ఏర్పాటు చేస్తామని వివరించారు. ధరణి పై తగు సూచనలు, సలహాలను అందచేస్తే తాను పరిశీలించడంతో పాటు ధరణి పై ఏర్పాటు చేసిన కమిటీ కి అందిస్తానని భట్టి విక్రమార్క తెలిపారు. డబ్బులు కట్టి గత రెండు మూడేళ్ళుగా పెండింగ్ లో ఉన్న ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను పరిష్కరించే విషయంలో ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు.కాగా, రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగ అభివృద్ధి కి పలు సూచనలను నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ తెలంగాణా విభాగం ప్రతినిధి బృందం ఉప



ముఖ్యమంత్రికిఅందచేసింది. భవన నిర్మాణ రంగ అభివృద్ధికి 'రేరా' ఏర్పాటయినందున , భవన నిర్మాణ అనుమతులకు ప్రస్తుతం ఉన్న 10 శాతం మార్టగేజ్ విధానాన్ని ఎత్తి వేయాలని, రాష్ట్రంలో అధికంగా ఉన్న రిజిస్ట్రేషన్ చార్జీలను తగ్గించాలని, జీ.ఓ. 50 ను ఎత్తివేయాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న లక్షలాది ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, తద్వారా పెద్ద ఎత్తున నిర్మాణాలు ప్రారంభమై ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని పేర్కొన్నారు. టీ.ఎస్. బీ-పాస్ క్రింద వివిధ ప్రాజెక్టులపై సమర్పించిన ధరఖాస్తులు రంగారెడ్డి జిల్లాలో గత రెండేళుగా పెండింగ్ లో ఉన్నాయని, దీనివల్ల ఎన్నో ప్రాజెక్టులు నిలిచి పోయాయన్నారు. రాష్ట్రంలో గత ఆరు నెలలనుండి ఎన్విరాన్ మెంట్ కమిటీ లేదని, వెంటనే ఆ కమిటీని వేయాలని కోరారు. భవన నిర్మాణాలకు తీసుకుంటున్న తాత్కాలిక విద్యుత్ కనెక్షన్లకు యూనిట్ కు రూ.9 నుండి 14 రూపాయలకు పెంచారని దీనిని తగ్గించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసిన వారిలో నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ తెలంగాణా విభాగం ప్రతినిధులు మేకా విజయ సాయి,కె. శ్రీధర్ రెడ్డి, కాళీ ప్రసాద్, దశరథ్ రెడ్డి, చలపతి రావు, భూపాల్ రెడ్డి, మారోజు శ్రీధర్ రావు, అశోక్, రామి రెడ్డి వెంకట్ రెడ్డి, కె.కె.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిజం ద్వారానే మహిళా విముక్తి, మహిళ

# కమ్యూనిస్టు ఉద్యమం ప్రజా ఉద్యమంగా ఉండాలి

**- కామ్రేడ్ వీఐ లెనిన్‌కి నివాళులర్పించిన సిపిఎం వరంగల్ జిల్లా కమిటీ**

**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** పేదల రాజ్యం స్థాపించిన సకల జనుల సోషలిస్టు సమాజానికి బాటలు వేసిన అక్టోబర్ విప్లవ సారధి విఐ లెనిన్ 100వ శత వర్ధంతి సందర్భంగా వరంగల్ ఉర్సు పార్టీ కార్యాలయంలో ఆదివారం సిపిఎం పార్టీ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వివిధ ఏరియా కార్యదర్శులు అలాగే కార్యకర్తలతో కలిసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వరంగల్ జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి చింతమల్ల రంగయ్య మాట్లాడుతూ మహనీయుడు కోరిన మహిళ ఉద్యమం ప్రతి వంటగత్తే ఓ రాజకీయవేత కావాలి అని సోవియేట్ కమ్యూనిస్టు విప్లవ వీరుడు లెనిన్ ఏనాడో కలలు కన్నాడు కానీ నేటికీ మన దేశంలో చాలామంది మహిళలు ఇంకా వంటగదికే పరిమితం చేయబడుతున్నారు రంగశాయిపేట ఏరియా కార్యదర్శి సింగారపు బాబు మాట్లాడుతూ మహిళల విముక్తికి మార్గదర్శం అక్టోబర్ విప్లవం సమాజం స్త్రీ విముక్తి కావాలంటే సోషలిస్ట్ మార్గం ద్వారానే సాధ్యం అదే అక్టోబర్ విప్లవం అనంతర సోవియట్ యూనియన్ ఏర్పాటు ప్రపంచానికి అత్యద్భుతంగా నిరూపించాయి ప్రపంచంలో తొలి సోషల్ దేశమైన రష్యాలో బొల్షివిక్ పార్టీ నాయకత్వంలో లెనిన్ రూపొందించి ఆచరించిన విధానాలతో



స్త్రీలు పిల్లలు గొప్ప ఫలితాలు పొందారు జాన్ ప్రభుత్వాన్ని కులదోచే విప్లవోద్యమాలలో ఆ తర్వాత తాత్కాలికల ప్రభుదేవా స్త్రీలు సమభాగస్వామిలు అయ్యారని తెలిపారు కమ్యూనిజం ద్వారానే మహిళా విముక్తి మహిళా ఉద్యమం అవసరం కష్టపడి పని చేసే స్త్రీలందరూ తమ కర్తవ్యాన్ని గుర్తించి తదనుగుణమైన పోరాటం సాగించవలసిన తరణం వచ్చింది స్త్రీలలో గల స్వల్ప



అంతర్వులు ఈ పవిత్రమైన సమయంలో అడ్డు రాకూడదు అజ్ఞాతం ఉన్న ఊరు పేరు లేని కోట్లాది వీరమని తల్లారా మీరు విస్తృత ప్రతికపై పయనించండి మీ లక్ష్యం తప్పక సిద్ధిస్తుంది లెనిన్ ప్రస్తావించిన హక్కులను పత్రాన్ని అమలుపరిచే వారిలో మీ స్థానాన్ని తప్పక స్వీకరించండి అని చెప్పిన లెనిన్ మాటలు గుర్తు చేశారు ఈ సందర్భంగా ఆయన కోరిన మహిళ ఉద్యమం గురించి మనం చేసుకోవడం ఆయన మార్గంలో నడవడం నేటి మహిళ లోకానికి అత్యవసరమన్నారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అరూరీ కుమార్ మోసంగి వెంకన్న, ప్రభాకర్ నరసింహ కుమార్ రవి సదానందం సిపిఎం పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తిపై మేయర్ గుండు సుధారాణి చేసిన ఫిర్యాదును వెనక్కి తీసుకోవాలి

**- గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శి, కోశాధికారి వేముల నాగరాజు బొల్లారపు సదయ్య బొళ్ల అమర్**

**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** తమకు వివిధ మార్గాల ద్వారా వచ్చిన సమాచారాన్ని వార్తలుగా మలిచే జర్నలిస్టులపై ప్రజాప్రతినిధుల బెదిరింపులకు గురిచేయటం తగదని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ బాధ్యులు హితువు పలికారు గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి సీనియర్ జర్నలిస్టు గడ్డం కేశవమూర్తిపై పెట్టిన అక్రమ కేసును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉన్నత హెూదాల్లో ఉన్నవారిపై కూడా ఆధారాలుంటే వార్తలు రాసే స్వేచ్ఛ రాజ్యాంగం కల్పించిందని భావ ప్రకటన స్వేచ్ఛకు భంగం కలిగించే ఎలాంటి ప్రయత్నాలను సమాజం సహించబోదని అన్నారు ప్రజాస్వామ్యంలో ఏ సమస్యనైనా చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చని వార్తా ప్రచురణలపై ఏమైనా అభ్యంతరాలుంటే వివరణలు ఇవ్వవచ్చని లేదా సంప్రదింపుల ద్వారా తమ అభిప్రాయాలను వెల్లడించవచ్చని అలా కాకుండా తమకు వ్యతిరేక వార్తలు రాస్తే కేసులు పెడతామన్న ధోరణి ప్రజాప్రతినిధిగా ఉన్నవారికి సరికాదని హితువు పలికారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తున్న జర్నలిస్టులపై ఫిర్యాదులు చేయటం మంచి కాదని అన్నారు. 24 గంటల్లోగా జర్నలిస్టు కేశవమూర్తి పై చేసిన ఫిర్యాదును వెనక్కి తీసుకోవాలని మేయర్ గుండు సుధారాణిని విజ్ఞప్తి చేస్తున్నామని లేకుంటే తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు.

# ఉర్సు దర్గా ఉత్సవాలకు విస్తృత ఏర్పాటు చేయండి

**- రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ - హజ్రత్ మాషుక్ రబ్బానీ దర్గాను సందర్శించిన మంత్రి - వచ్చే నెల 2,3,4 తేదీలలో ఉర్సు ఉత్సవాలు**

**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** వరంగల్ తూర్పులో దర్గా జరిగే ఉత్సవాలకు ఏర్పాటు సందర్భంగా హజ్రత్ మాషుక్ రబ్బానీ ఉర్సు ఉత్సవాలకు విస్తృత ఏర్పాటు చేయాలని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు.వచ్చేనెల 2,3,4 తేదీల్లో ఉర్సు లోని హజ్రత్ మాషుక్ రబ్బానీ 462వ దర్గా ఉత్సవాలు జరుగనున్న నేపధ్యం లో అట్టి ఉత్సవాలకు తగు ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులకు తగు సూచనలు చేశారు.సోమవారం ఉర్సు దర్గాను క్షేత్ర స్థాయిలో సందర్శించిన మంత్రి సమర్థవంతంగా నిర్వహించడానికి అధికారులకు తగు సూచనలు చేశారు అనంతరం మంత్రి మాట్లాడుతూ మసీదు పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చూడడం తో పాటు మరుగుదొడ్ల ఏర్పాటు శానిటేషన్ నిర్వహణ త్రాగు నీటి



ఏర్పాట్లు వైద్య ఆరోగ్య శాఖ వారు ఉత్సవాలు జరిగే 3 రోజుల పాటు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని దర్గా ను విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరిచాలని శాంతి భద్రత లను పరిరక్షించడం తో పాటు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగ కుండా ఏర్పాట్లు చేయాలని అన్నారు. త్వరలో రాష్ట్ర ముఖ్య



మంత్రినీ దర్గాకు తీసుకురానున్నట్లు తెలిపిన మంత్రి,అన్ని ఏర్పాట్లు ఫిబ్రవరి రెండు లోగా పూర్తి కావాలని సంబంధిత విభాగాల అధికారులను ఆదేశించారు. డిసిపి బారీ ఏ సి పి బోనాల కిషన్ దర్గా పీఠాధిపతులు నవీద్ బాబా ఉబెద్ బాబా మగ్దూమ్ మోహియోద్దిన్ బల్దియా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జీవో 317ను గత ప్రభుత్వం విస్మరించింది

**- ప్రొఫెసర్ కోదండరాం**

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** జీవో నంబర్ 317 వల్ల ప్రభుత్వ ఉద్యోగస్తులు ఉపాధ్యాయులు ఇబ్బంది పడింది వాస్తవమేనని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. మన పనిని తొందరగానే పూర్తి చేసుకోవాలని... కానీ తెగదింపులు చేసుకోవద్దని చెప్పారు.ఈ జీవో పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందని గత ప్రభుత్వం సమస్యను విస్మరించింది.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించిందని మీకు న్యాయం జరుగుతుందని తెలిపారు.స్థానికత మా జన్మ హక్కు అంటూ జీవో 317 బాధిత ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఖైరతాబాద్ లోని రంగారెడ్డి జిల్లా పరిషత్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రభుత్వం మా సమస్యను గుర్తించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చినందుకు అభినందన కృతజ్ఞత సభ నిర్వహించింది. ఈ సమావేశానికి హాజరైన ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ ఒక్క కొత్త జిల్లాలో అదనపు మండలాలు చేర్చడం వల్ల స్థానికత సమస్య వచ్చి పడిందని ఈ జీవో వల్ల ఎక్కువ శాతం నష్టపోయింది ప్రభుత్వ టీచర్లే అని అన్నారు. అలకేషన్ సీలింగ్ అనేది తీసివేస్తే న్యాయం జరుగుతుందన్నారు. టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ జీవో నెంబర్ 317 పై ఎన్నిసార్లు పోరాటం చేసిన గత ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా ఉద్యోగులు ఉపాధ్యాయులను అన్యాయం చేసిందని విమర్శించారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం దురుద్దేశంతోనే జీవో 317 ను తీసుకువచ్చిందని దీనివల్ల ఉద్యోగస్తులు ఉపాధ్యాయులు తమ స్థానికతను కోల్పోయి నష్టపోతున్నారని తెలిపారు. అప్పుడు ప్రతిపక్ష పార్టీగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులు హక్కుల కోసం అండగా ఉందని గుర్తు చేశారు. రాష్ట్రంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ జీవో పై కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టినట్లే జూన్ 2 లోగా ఉద్యోగస్తులు ఉపాధ్యాయులకు స్థానికత లభిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. జీవో 317 బాధిత ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు విజయ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, సెక్రటరీ దత్తాద్రి, చంద్రమౌళి,విట్టల్ ,సూర్య మల్లేష్, సందీప్, మధుసూదన్, ప్రవీణ్, వినోద, హారతి, చాముండేశ్వరి, రత్నమాల, సూర్య కళ తోపాటు వివిధ జిల్లాల నుండి ఉద్యోగులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


## తిరుగుబాటుతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యం

**- ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ**




**తెలంగాణ వీణ/ఓయూ :** తిరుగుబాటుతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ అన్నారు. హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ సెమినార్ లో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకై సదస్సు నిర్వహించారు ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం 20 సంవత్సరాల నుండి ఎమ్మార్పీఎస్ ఉద్యమం చేస్తుంది అందులో ఎమ్మెస్ ఎఫ్ విద్యార్థులు పాత్ర కూడా ఉండడం అభినందనీయమన్నారు. బిజెపి పార్టీ కేంద్రంలో కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ వర్గీకరణను మభ్యపెడుతున్నారు. ఈనెల 29వ తేదీన సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ అంశంపై మాదిగ మేధావులతో ఉద్యోగులతో విద్యార్థులతో భారీ సభ నిర్వహించబోతున్నామన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ చట్టబద్రత చేయకుంటే చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టి పార్లమెంటును ముట్టడిస్తామన్నారు.

## ఘనంగా శ్రీరాముడికి ప్రత్యేక పూజలు...



**తెలంగాణవీణ/కాప్రా:** అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భముగా కాప్రా సర్కిల్ పరిధిలో పాలు ప్రాంతాల్లో అధ్యాత్మిక శోభ సంతరించుకుంది. నేతాజీ నగర్ చౌరస్తా, బృందావన కాలనీ ,శ్రీనివాస ఆఫీసర్స్ కాలనీ, కుషాయిగూడ, పద్మశాలి టౌన్ షిప్, హౌసింగ్ బోర్డు కాలనీలు శ్రీరామ నామస్మరణతో మార్మోగాయి. పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుర వీథుల్లో శ్రీరాముడి శోభాయాత్రను, పట్టాభిషేకం, రాములోరి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.

## రామంతపూర్‌లో కౌన్సిల్ ఫర్ ద ఇండియన్ స్కూల్ సర్టిఫికెట్ భవనాన్ని డీకే శివకుమార్‌తో కలిసి బండారు లక్ష్మారెడ్డి



**తెలంగాణ వీణ/ఉప్పల్:** సెయింట్ జోసెఫ్ స్కూల్ లో సిఐఎస్‌సి ఈ కౌన్సిల్ ఫర్ ద ఇండియన్ స్కూల్ సర్టిఫికేట్ ఎగ్జామినేషన్స్ హాబ్సి గూడ లో జరిగిన సమావేశంలో కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివ కుమార్ తో కలిసి పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చేతన హరీశ్, స్కూల్ యాజమాన్యం అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

**తెలంగాణ వీణ/దుండిగల్:** చెట్ల నరికివేత షెడ్యూల్ కోసం 23 తేదీన 33/11 కేవీ బౌరంపేట సబ్‌స్టేషన్ నుండి ఉదయం 10 నుండి 12 గంటల వరకు వెలువడే 11 కేవీ కెవిఆర్ ఫీడర్‌లో ఎల్ సీ ఏర్పాటు వల్ల క్రింది ప్రాంతాలలో విద్యుత్తు నిలుపుదల ప్రణీత్ బ్లూమ్స్,సుఖుతి హెూమ్స్,డీజే హెూమ్స్,ల్యాండ్‌మార్క్ 2,అకాశ్యా డెవలపర్స్,బౌరంపేట్ గ్రామం పై ప్రాంతాల ప్రజలు సహకరించాలని విద్యుత్ ఏఈ బి సాయి కిరణ్ కోరారు.

## ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోడంలో క్రీడలు దోహదం



**తెలంగాణ వీణ/ఓయూ:** ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోడంలో క్రీడలు ఎంతగానో దోహదపడతాయని ఉద్యోగ సంఘం నాయకుడు జ్ఞానేశ్వర్ అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఓయూలో పనిచేస్తున్న ఉద్యోగులకు క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ క్రీడోత్సవాలను ఓయూ విసి రవీందర్, రిజిస్టర్ లక్ష్మీనారాయణ, డీన్ మల్లేశం లు కలిసి ప్రారంభించారు.జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ ఓయూ మూడు ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే ఈ క్రీడా పోటీలకు ప్రతి ఉద్యోగి పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. సుమారు 18 క్రికెట్ టీమ్స్, 20 షేటిల్ టీమ్స్, 100కు పైగా క్యారం పోటీలలో ఉద్యోగులు పాల్గొన్నారు అని అన్నారు.

## మల్లు రవి నియామకం పట్ల హర్షం



**తెలంగాణ వీణ/అచ్చంపేట:** రాష్ట్ర ఢిల్లీ లో ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా డాక్టర్ మల్లు రవిని నియమించడం పట్ల నాగర్ కర్నూల్ డిసిసి ఉపాధ్యక్షుడు పదిర జంగయ్య నేతలు సలేశ్వరం, జమీల్, ,నసీర్ ,అల్వాల్ రెడ్డి ,రవీందర్ గౌడ్, ఖాజామియ , మోయిజ్‌లు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కష్టకాల ంలో ఉన్న సమయంలో పార్టీని కాపాడుతూ పార్టీ కేడర్ కు అండగా నిలిచిన మల్లు రవికి రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపునివ్వడం హర్షించ చదగ్గ విషయం అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలకు దశాబ్దాల పాటు సేవలు అందిస్తున్న మల్లు రవికి మరింత సేవ చేసే అవకాశం రావడం గర్వించదగ్గ విషయమన్నారు.

## ఉప్పల్ ఎమ్మెల్యేలను శాలువాతో సత్కరించిన చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల



**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఉప్పల్ నియోజకవర్గ ఉప్పల్ సర్కిల్లోని ఉప్పల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ డివిజన్ నాయకులతో కలిసి శాలువాతో సత్కరించే శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఎదుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, పిటల్ నరేష్, చేర్యాల శ్రీనివాస్, బింగి శ్రీనివాస్, బాలు శ్యామ్ మొదలగువారు పాల్గొన్నారు.


## కాప్రాలో శ్రీరాముడికి ఘనంగా ప్రత్యేక పూజలు

**తెలంగాణ వీణ/కాప్రా** :అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భముగా కాప్రా చౌరస్తా లో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రవణ్ కుమార్, ఆదిత్య రెడ్డి, నంద కార్తీక్, లడ్డు, ప్రణయ్, తోటకూర శ్రీకాంత్, సంపత్ కుమార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ బాటలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం

- బిజెపి జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి
- అందరినీ కలుపుకొని పార్టీ అభివృద్ధికి కృషి
- భద్రాద్రి బిజెపి జిల్లా అధ్యక్షుడు కె.వి రంగా కిరణ్
- బిజెపి జిల్లా నూతన కార్యాలయం ప్రారంభం
- ప్రధాని మోదీపై ప్రశంసల జల్లు









**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో బిజెపి నూతన జిల్లా కార్యాలయాన్ని సోమవారం బిజెపి జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్సీ ఖమ్మం పార్లమెంట్ ఇన్చార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం నూతనంగా నియమితులైన జిల్లా అధ్యక్షులు కేవీ రంగాకిరణ్ ను జిల్లా అధ్యక్షుని స్థానంలో కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో బిజెపి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షులకు జిల్లా నాయకులు కార్యకర్తలు సాకరించి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.అనంతరం జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కారణజన్ముడైన నరేంద్ర మోడీ సారథ్యంలో ఐదు దశాబ్దాలుగా కలగా నిలిచిపోయిన అయోధ్యలో భవ్య రామ మందిర నిర్మాణాన్ని ఆయన హయాంలో నిర్మించి ఈరోజు బాల రాముని ప్రాణ ప్రతిష్ట నిర్వహించటం గొప్ప కార్యంగా దేశ ప్రజలు భావిస్తున్నారన్నారు. ఈ శుభ ముహూర్తమున భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించడం చాలా సంతోషదాయకమని అన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలకు చేరువయ్యే విధంగా అనేక సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేయడంలో ఆయనకు మరెవరు సాటి లేరని అన్నారు. ప్రపంచంలో భారతదేశాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలబడేందుకు గత పది సంవత్సరాలుగా రోజుకి 18 గంటలు పనిచేస్తూ ఒక్కరోజు కూడా సెలవు పెట్టని ప్రధాని ఎవరైనా ఉన్నారంటే అది కేవలం నరేంద్ర మోడీ అని ఆయన పేర్కొన్నారు. 2047 నాటికి భారతదేశ ప్రథమ స్థానంలో నిలుస్తుందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రసాదం స్కీమ్ ద్వారా కిషన్ రెడ్డి 80 కోట్ల రూపాయలు భద్రాచలానికి కేటాయించడం జరిగిందని అందులో 40 కోట్ల రూపాయలు విడుదల చేసే అభివృద్ధి పనులను ప్రారంభించారని తెలిపారు.కానీ గత కేసిఆర్ ప్రభుత్వం 100 కోట్లు కేటాయించినట్లు మాయ మాటలు చెప్పడం వల్లే తెలంగాణ ప్రజలు ఆయనకు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా కేసీఆర్ బాటలో నడుస్తుందని ఇప్పటికైనా ప్రభుత్వం తీరు మార్చుకోకపోతే కెసిఆర్ గతి పడుతుందని హితవు పలికారు.అనంతరం అయోధ్యలో జరుగుతున్న బాల రాముని ప్రతిష్టా మహెూత్సవాన్ని ఎల్ఈడి స్క్రీన్ ద్వారా కార్యకర్తలతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కే వి రంగా కిరణ్ మాట్లాడుతూ ఈ శుభ సందర్భంలో జిల్లా పార్టీ కార్యాలయం సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించుకోవడం శుభపరిణామమని తెలిపారు. జిల్లాలో పార్టీ శ్రేణులు అందరినీ కలుపుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్లపల్లి శ్రీనివాస్ కుమార్, మహబూబాద్ పార్లమెంట్ కన్వీనర్ ముస్కు శ్రీనివాసరెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబెర్ కుంజా ధర్మా, చింతలచెరువు శ్రీనివాసరావు, అసెంబ్లీ కన్వీనర్లు బలగాని గోపి, గొట్టపొలు శ్రీనివాసరావు, పుణ్ణం బిక్షపతి, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, వంశీ, బైరి నిర్మల, కేసుగాని శ్రీనివాస్ గౌడ్, బిజ్జం శ్రీనివాస్ రెడ్డి, దోమల మహేష్, రాయుడు నాగేశ్వరరావు, పైడిపాటి రవీందర్, గొడుగు శ్రీధర్, పసుమర్తి సతీష్, మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల




**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో జిల్లా, బ్లాకుల అభివృద్ధికి సంబంధించినప్రణాళికలు రూపకల్పన గణతంత్ర దినోత్సవ వేడుకలు దిశా కమిటి సమావేశం తదితర అంశాలపై అన్ని శాఖల అధికారులతోను వీడియో కాన్ఫరెన్సు ద్వారా తహసిల్దార్లు, యంపిడిఓలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరుకు స్థానిక సంస్థలు కార్యాచరణ ప్రణాళికలు తయారుచేయాలని చెప్పారు. 29 అంశాలపై జిల్లా బ్యాకు నివేదికలు తయారు చేయాల్సి ఉన్నట్లు చెప్పారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పన మహిళా సాధికారిత సామాజిక న్యాయం అందరికీ ఆరోగ్యం పారిశుద్య కార్యక్రమాలు నిర్వహణ తదితర అంశాలపై ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. కార్యాచరణ ప్రణాళికలు రూపకల్పనలోగ్రామాల అభివృద్ధికి అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ఈ ప్రణాళికలు దోహదం కావాలని చెప్పారు.ప్రతిపాదనలు పంపేందుకు జారీ చేసిన ప్రొఫార్మాలో అన్ని వివరాలను నమోదు చేయాలని చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. గతంలో చేపట్టిన పనులు కాకుండా నూతనంగా అభివృద్ధికి చేపట్టాల్సిన పనులను పరిగణనలోకి తీసుకోవాలని అట్టి ప్రతిపాదనలకు తప్పనిసరిగా రిమార్కులు నమోదులు చేయాలని ఆమె చెప్పారు. ఈ నెలాఖరు వరకు నివేదికలు అందచేయాలని చెప్పారు. గ్రామ పంచాయతీ ప్రణాళికలుపర్యవేక్షణకు డిపిఓ రమాకాంత్, మండలస్థాయి ప్రణాళికలు పర్యవేక్షణకు జడ్పి సిఈఓను నోడల్ అధికారులుగానియమించినట్లు చెప్పారు. అనంతరం గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు గురించి మాట్లాడుతూ ఈ నెల 24వ తేదీ వరకు అన్ని పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ప్రియాంక అల అధికారులను ఆదేశించారు. వేడుకలు నిర్వహణపై నిర్వహించిన సమావేశంలో అధికారులకు పనులు అప్పగించినట్లు చెప్పారు. అప్పగించిన పనులను 24వ తేదీవరకు పూర్తి చేయాలని చెప్పారు. అసెట్స్ పంపిణిపై సంక్షేమ శాఖల అధికారులు నివేదికలు డిఆర్డిఓ కార్యాలయంలోఅందచేయాలని చెప్పారు. అలాగే వివిద అబివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ఆయా శాఖల అధికారులు స్టాళ్లు ఏర్పాటుకు జాబితా అందచేయాలని చెప్పారు. మైదానాన్ని పరిశు భ్రం చేపించాలని మున్సిపల్ కమిషనర్కు సూచించారు. సురక్షిత మంచినీరు ఏర్పాటు చేయాలని చెప్పారు. వేదికను పూలతో సుందరంగా అలంకరించాలని ఉద్యానశాఖాధికారి మరియన్నకు సూచించారు. పాఠశాలల విద్యార్థులచే దేశభక్తికి సంబంధించిన అంశాలపై సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డిఈఓకు సూచించారు. మైదానంలో అత్యవసర వైద్య చికిత్సాకేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో పాటు అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు. ఈ నెల 25వ తేదీన ఐడిఓసిలో ఉదయం 10 గంటలకు దిశా కమిటి సమావేశం నిర్వహించడం జరుగుతుందని అన్ని శాఖల అధికారులు గత సమావేశంలో చర్చించిన అంశాలపై తయారు చేసిన యాక్షన్ టేకెన్‌రిపోర్టుతో హాజరు కావాలని చెప్పారు. అధికారులు సమావేశంపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్‌స్పష్టం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.మధుసూదన్ రాజు, డిఆర్ఓ రవీంద్రనాథ్, ఏఎస్పి విజయబాబు, జడ్పి డిప్యూటి సిఈఓ నాగలక్ష్మి, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు పిల్లలపై కుక్కల దాడి విచారకరం

**పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని బల్దియా కమిషనర్‌ను ఆదేశించిన మంత్రి**



**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** గ్రేటర్ వరంగల్ లోని 21 వ డివిజన్ ఎల్బీనగర్ లో ఇద్దరు పిల్లలపై కుక్కలు దాడి చేయడం పట్ల అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ విచారణ వ్యక్తం చేస్తూ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాల్సిందిగా మహానగర పాలక సంస్థ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషాను ఆదేశించారు.నగరంలోని కుక్కలను నియంత్రించాలని శస్త్ర చికిత్సలు చేయాలని అవసరమైతే అదనంగా మ్యాన్ పవర్ పెంచుకొని చిన్నారులు, వృద్ధులపై దాడులు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి కమిషన్ను కోరారు.కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా మాట్లాడుతూ ఎల్బీనగర్ లో పిల్లలపై దాడి చేసిన కుక్కలను పట్టుకునేందుకు తక్షణమే టీం లను పంపించడం జరిగిందని అన్నారు గ్రేటర్ వరంగల్ లోని 66 డివిజన్లో ప్రణాళిక బద్ధంగా స్వతంత్ర ఏజెన్సీచే రెండు వాహనాల ద్వారా ప్రతిరోజు సుమారు 25 కుక్కలను పట్టి వాటికి స్టెరిలైజేషన్ శస్త్ర చికిత్సలు హసన్ పర్తి లోని ఏ బి సి సెంటర్లో చేయడం జరుగుతున్నదన్నారు నగరంలోని ప్రజలు కార్పొరేటర్ల డిమాండ్ మేరకు వెంటనే స్పందించి ఆయా డివిజన్లో కుక్కలను పట్టుకుంటున్నట్లు తెలిపారు.వరంగల్ నగరంలో సుమారుగా 35 వేల కుక్కలు ఉన్నట్లు అంచనా వేయడం జరిగిందన్నారు.2023 జనవరి నుండి ఇప్పటివరకు సుమారు 6000 కుక్కలను పట్టి వాటిని కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేయడం జరిగిందన్నారు ప్రస్తుతమున్న ఒక ఏబీసీ సెంటర్ తో పాటు మరో ఏ బి సి సెంటర్ ను ఏర్పాటుచేసి అధికంగా మ్యాన్ పవర్ ను పెంచి కుక్కలను పట్టుకుంటామన్నారు. నగర ప్రజలు కూడా వేసవి తీవ్రత దృష్ట్యా తగు జాగ్రత్తగా పాటించాలని తమ తమ ఇండ్ల వద్ద కుక్కలకు నీరు తాగేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



# అయోధ్య బాల రాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం



**తెలంగాణ వీణ/ఉప్పల్:** అయోధ్య బాల రాముడి ప్రాణం ప్రతిష్ట కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు బండారు వెంకట్రావు ఆధ్వర్యంలో రమా సహిత శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయం, ఇందిరానగర్, రామంతపూర్ లో జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ విచ్చేసి బాల రాముని చిత్రపటానికి ప్రత్యేక పూజ గావించి అయోధ్య రామ మందిర ప్రాణ ప్రతిష్ట ప్రత్యక్ష ప్రసారాన్ని తిలకించారు. వారితోపాటు ఆలయ చైర్మన్ కోట్ల నరసింహారెడ్డి , బర్కత్పురా బాగ్ ఆర్ఎస్ఎస్ కార్యవాహ సుబ్బరామయ్య , ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ ముత్తినేని జగదీష్ , రామంతపూర్ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి సంకూరి కుమారస్వామి, వులు గొండ నారాయణ దాసు, తదితర బిజెపి నాయకులు, రామ భక్తులు, ప్రత్యేకంగా మహిళ భక్తురాళ్ళు,రామంతపూర్ పుర ప్రముఖులు, ప్రజలు అశేషంగా విచ్చేసి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారం ద్వారా తిలకించి ప్రసాదమ స్వీకరించి ధరించారు.

# సాయిబాబా కాలనీలో అయోధ్య బాలరాముడి ప్రాణ ప్రతిష్ట పూజా



**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఉప్పల్ డివిజన్ సాయిబాబా కాలనీలో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం ను అనుసరించి సాయిబాబా కాలనీ చౌరస్తాలో పురోహితులు సుమన్ శర్మ పూజ చేశారు, కాలనీ సంక్షేమ సంఘంతో పాటు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు, ఆర్ఎస్ఎస్ విశ్వనాథ్ జి శ్రీనివాస్ జి రాజ్ కుమార్ జి తదితరులు పాల్గొని శ్రీరామ జయరామ జయ జయ రామ అంటూ రామ భజన చేశారు,, అనంతరము కర సేవలో పాల్గొన్న శ్రీనివాస్ జి, నరసింహారెడ్డిలకు శాలువలతో సన్మానం చేశారు, ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షుడు అంజిరెడ్డి సెక్రటరీ సురేష్ కాలనీ నాయకులు రమాకాంత్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, కృష్ణ, దెయ్యాల రవి, నరేందర్ బిక్షపతి గౌడ్ ఐలేష్ బిక్షం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభయాంజనేయ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పూజలు



**తెలంగాణ వీణ/ఉప్పల్:** శ్రీ అయోధ్య రామ మందిర ప్రాణ ప్రతిష్ట ప్రారంభోత్సవం సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని హబ్సిగూడ రామాలయం ఎన్ జి ఆర్ ఐ దగ్గర గల అభయాంజనేయ స్వామి దేవాలయం, చిలుకానగర్ గుట్టవద్ద భక్తుజనుల మధ్య శ్రీ రాముల వారి ఆలయమునకు సందర్శించి శ్రీ సీతారాముల వారిని దర్శించి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేసిన అంతరం అయోధ్య కర సేవకుల 500 సంవత్సరాల నిరీక్షణ ఎందరో ఎన్నో కుటుంబాల త్యాగం కర సేవకుల ప్రాణ త్యాగాలకు దక్కిన గౌరవం నేడు భారతదేశపు ఆత్మాభిమానం ఒట్టిపడేలా అయోధ్య శ్రీ రామ మందిరం రాముని ప్రాణప్రతిష్ట అయినా అద్భుత ఘట్టమైన కార్యక్రమమును, కార్యకర్తలచే కర సేవకులతో కలిసి పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, డివిజన్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# గాడియన్ హాస్పిటల్‌లో బాలున్ని పరామర్శించిన మంత్రి కొండ సురేఖ



**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** సోమవారం కుక్క కాటుకు గురై చికిత్స పొందుతున్న ఎల్బీ నగర్ చెందిన బాబును వరంగల్‌లోని గార్డియన్ హాస్పిటల్‌లో పరామర్శించిన మంత్రి కొండా సురేఖరాజు వాడేపల్లి నిన్న వరంగల్ ఎల్బీనగర్ లో వీధిలో ఆడుకుంటున్న చిన్న బాలుడు అలీ అక్బర్ ను వీధి కుక్కలు కాటు వేయగా గార్డియన్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాలుడిని సోమవారం మంత్రి కొండా సురేఖ గార్డెన్ హాస్పిటల్‌కి వెళ్లి బాలుడిని పరామర్శించి బాలుడి తల్లిదండ్రులను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించడం జరిగింది అనంతరం గార్డెన్ హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడి బాలుడికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని కోరిన అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

# సీతారామచంద్ర మూర్తి స్వామి వారి పట్టాభిషేకంలో వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు



**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** సోమవారం అయోధ్య రామ జన్మభూమి రామ మందిరం లో బాల రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికి శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం హనుమకొండ జిల్లా లోని హాసన్ పర్తి మండల పరిధిలోని 1వ డివిజన్ ముచెర్ల గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించి గత ప్రభుత్వం మన ఊరు మనబడి కార్యక్రమంలో ఎంపికైన హాలో కూడా ఈ పాఠశాలను పనులు ప్రారంభించకపోవడం చాలా దురదృష్టకరం వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పనులను పూర్తి చేస్తామని కి సిబ్బందికి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు చిర్ర నరేష్ గౌడ్ హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్ రెడ్డి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి తో పాటు మండల గ్రామ స్థాయి నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మాల మానాడు ఆఫ్ ఇండియా వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా మన్నె కరుణాకర్ నియామకం

**- ఎస్సీ వర్గీకరణపై కేంద్రం కమిటీ వేయడం పార్లమెంటు ఎన్నికల కోసమే...**



**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** మాల మహానాడు ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పసుల రాంమూర్ మాల మహానాడు ఆఫ్ ఇండియా వరంగల్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జిల్లా అధికార ప్రతినిధి మన్నె శ్రీనివాస్ అధ్యక్షతన వరంగల్ జిల్లా కిలా వరంగల్ మండలం నక్కలపల్లి గ్రామంలో జరిగినది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పసుల రాంమూర్తి హాజరై ఎస్సీ వర్గీకరణ సమస్య సుప్రీంకోర్టులో ఉండగా బిజెపి కేంద్ర ప్రభుత్వం కమిటీ వేయడం అవివేకమని అన్నారు పార్లమెంటు ఎన్నికల దృష్టిలో పెట్టుకొని కమిటీ వేయడాన్ని తప్పు పట్టారుమాలలు మాదిగలు మనువదా పార్టీ అయినా బిజెపికి ఓట్లు వేయరని తెలిఛి చెప్పారు నక్కలపల్లి గ్రామానికి చెందిన మన్నె కరుణాకర్ కు జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా నియమకం చేసి నియామక పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో బన్న నర్సింగం మన్నె నర్సింగరావు ఉసిల్ల మహేందర్ ఉసిల్ల శివప్రసాద్ కోటి ఉసిల్ల రజిత మన్నె స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు తీర్థ ప్రసాదాల పంపిణీ





**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం:** అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం హొండా షోరూం ఎదురుగా శ్రీరామ హనుమాన్ భక్తులు అందరూ కలిసి ప్రజలకు తీర్థ ప్రసాదాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ పాల్గొని కొబ్బరికాయ కొట్టి తీర్థ ప్రసాదాల కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు వ్యాపారస్తులు ప్రజలు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**తెలంగాణ వీణ/నిజాంపేట్:** 33/11 కేవీ ప్రశాంతిహిల్స్ ఏస్ ఏస్ షెడ్యూల్ నిర్వహణ కారణంగా 23వ తేదీ ఉదయం 10 నుండి 12 గంటల వరకు 11 కేవీ ఫీడర్‌లలో విద్యుత్ సరఫరా ఉండదు.11కేవీ ప్రశాంతిహిల్స్ ఫీడర్,11కేవీ కొత్త శ్రీనివాస కాలనీ ఫీడర్ 11 కేవీ బృందావన్‌హిల్స్ ఫీడర్,11 కేవీ వజ్ర నిర్మాణ ఫీడర్ల నుండి విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిపివేయబడుతుంది.ప్రభావిత ప్రాంతాలు న్యూ శ్రీనివాస కాలనీ, బృందావన్‌హిల్స్ కాలనీ, మధుర నగర్,సైదప్ప బస్తీ,రాజదాని పాఠశాల ప్రాంగణం బండారి లేఅవుట్ రోడ్ నెం.10,వజ్రా ప్రతీక్ పై ప్రాంతాల ప్రజలు సహకరించాలని విద్యుత్ ఏఈ నిజాంపేట్ కొరారు.

# బాచుపల్లి విజ్ఞాన జ్యోతి స్కూల్ విద్యార్థికి పీఎం గోల్డ్ మెడల్



**తెలంగాణ వీణ/బాచుపల్లి:** హైదరాబాద్‌లోని బాచుపల్లి వీఆర్ఎస్ విజ్ఞాన జ్యోతి పాఠశాల విద్యార్థి నాగండల్ల ధీరజ్‌కు జూనియర్ నేవీ కేటగిరీలో ప్రధాన మంత్రి బంగారు పతకాన్ని డైరెక్టర్ జనరల్ ఎన్సిసి ఢిల్లీ ద్వారా ప్రకటించారు.నాగండల్ల ధీరజ్ ఆంధ్రప్రదేశ్ తెలంగాణకు ప్రాతినిధ్యం వహించి గణతంత్ర దినోత్సవ కవాతులో 3 లక్షల మంది క్యాడెట్‌తో పోటిపడి ఉత్తమ క్యాడెట్‌గా నిలిచాడు.ఈ నెల జనవరి 28న ఢిల్లీలో జరుగు కార్యక్రమంలో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ చేతుల మీదుగా బంగారు పతకంతో కూడిన సర్టిఫికేట్ అందుకోనున్నాడు.ధీరజ్ జెడి నేవీ విభాగంలో ఐజిసి పిఆర్డి 1,2,3 బంగారు పతకాలు సాధించాడు.స్కూల్ డైరెక్టర్ కొడాలి విజయ రాణి మాట్లాడుతూ ఘనవిజయం సాధించింది ధీరజ్ ని అభినందించారు.ఇతర పిల్లలు ధీరజ్‌ను మార్గదర్శకంగా తీసుకోవాలని సూచించారు.స్కూల్ మేనేజ్‌మె ంట్, సిబ్బంది ధీరజ్ చూపిన కృషి పట్టుదలని అభినందించారు.

# గవర్నమెంట్ వెస్లీ హైస్కూల్‌కు మరమ్మత్తులు చేయించిన దాచేపల్లి ధనలక్ష్మి, చారిటబుల్ చైర్మన్ శరత్ బాబు



**తెలంగాణ వీణ/ఉప్పల్:** నాచారం డివిజన్ గవర్నమెంట్ వెస్లీ హైస్కూల్లో మరమ్మత్తులు చేయించిన దాచేపల్లి ధనలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శరత్ బాబు సుమారు 6 లక్షల వ్యయంతో స్కూలు మరమ్మత్తులు పనులు చేయించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి హాజరు కావడం జరిగింది.స్కూలు సందర్శించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి దాచేపల్లి ధనలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శరత్ బాబు ని అభినందించారు ఇలాంటి సేవా కార్యక్రమాలు మునుముందు మరెన్నో చేయాలని వారు ఆకాంక్షించారు. నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మేడల మల్లికార్జున్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు ముత్యంరెడ్డి మల్లేష్ యాదవ్ నాచారం డివిజన్ బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## డైరెక్టర్ త్రివిక్రమ్‌పై చట్టారీత్యా చర్య తీసుకోవాలి: ప్రజా సంఘాలు

**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** ఇటీవల విడుదలైన గుంటూరు కారం' సినిమాలో ప్రపంచ మేధావులైన కారల్ మార్క్స్, లెనిన్ పేర్లను సినిమాలో యాక్షన్ చేసే విలన్లకు మేధావుల పేర్లు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తూ వరంగల్ ఎస్టు థియేటర్ ముందు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ధర్నాను చేపట్టడం జరిగింది ఈ ధర్నాకు ఐద్వా జిల్లా కార్యదర్శి నలగంటి రత్నమాల ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొక్క చరణ్ అధ్యక్షత వహించడం జరిగింది ఈ నిరసన ధర్నాను ఉద్దేశించి వారు మాట్లాడుతూ గుంటూరు కారం సినిమాకు డైరెక్టర్ గా వ్యవహరించిన త్రివిక్రమ్ ప్రపంచ మేధావులను కించపరుస్తూ పేర్లు పెట్టడం చాలా దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు వెంటనే డైరెక్టర్ త్రివిక్రమ్ పై క్రిమినల్



కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేయడం జరిగింది అదేవిధంగా డైరెక్టర్ త్రివిక్రమ్ సమాజానికి బహిరంగ క్షమాపణలు చెప్పాలని లేని పక్షాన దేశవ్యాప్తంగా ప్రజా సంఘాలు ఆందోళనలు చేపడుతాయని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సెన్సార్ బోర్డు ఈ ఫిలింని పరిశీలించుటలో విఫలమైందని సెన్సార్ బోర్డుకు సెన్స్ లేదా డైరెక్టర్ త్రివిక్రమ్ కు బుద్ధి లేదా అని తనకు చరిత్ర తెలియని చరిత్ర హీనుడని వెంటనే మేధావుల చరిత్ర చదివి తెలుసుకోవాలని మండిపడ్డారు లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు తర్వాత తల లేని డైరెక్టర్ త్రివిక్రమ్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐద్వా నగర సహాయ కార్యదర్శి కాంపల్లి అనిత ఐద్వా నాయకులు ప్రతిభ రజియా సుల్తానా షమీనా పర్వాహన ఎస్ఎఫ్ఐ నాయకులు జిల్లా మహేష్ యశ్వంత్ జగన్ ఉమేష్ డివైఎఫ్ఐ నాయకులు వలి యాకుబ్ పాషా కుమార్ ప్రభు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి

**- కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**

**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.లిప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల కొన్ని ఇలా ఉన్నాయి. నునావత్ జ్యోతి అంగన్వాడి టీచర్ కొరకు దరఖాస్తు చేసుకున్నానని, తాను ఇల్లందుల పాడుతండాలో అంగన్వాడి సెంటర్లో సహాయకురాలుగా పనిచేస్తున్నానని ఇంటర్మీడియట్ పాసై ఉన్నానని తనకు సమీపంలోని రెడ్డిగూడెం అంగన్వాడి సెంటర్ లో టీచర్ పోస్ట్ కాళీ ఉన్నదని అన్ని అర్హతలు గల తనకు అంగన్వాడి టీచర్ పోస్టు ఇప్పించాలని చేసిన దరఖాస్తును మహిళా సంక్షేమ అధికారికి ఎండార్స్మెంట్ చేశారు.ఎండి. మెహమూదా బేగం పాత పాల్వంచ నివాసి తాను వితంతువునని తెల్ల రేషన్ కార్డు కూడా ఉందని తనకు సొంత ఇల్లు లేనందున డబుల్ బెడ్ రూమ్





గృహలక్ష్మి పథకాలకు దరఖాస్తు చేసుకున్నానని తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని చేసిన దరఖాస్తును డిఆర్వో కు ఎండార్స్మెంట్ చేశారు. బోటుక భారతి నేతాజీ మార్కెట్ కొత్తగూడెం వాస్తవ్యురాలు తనకు హేమచంద్రపురంలో ఐదు ఎకరాలు పొలం ఉన్నదని అట్టి పొలంలోకి వెళ్లే దారిని బుర్ర నాగస్వామి బుర్ర రాములు చెట్టుకూరి అశోక్ అనువారు ఆక్రమించి పొలంలోకి వెళ్లకుండా చేశారని దారి కొరకు గత కలెక్టర్కు, ఎమ్మార్వోకి విషయాలు తెలిపి సర్వేయర్ గారిని విచారణకు పంపారని కానీ నేటి వరకు ఎటువంటి న్యాయం చేయలేదని సర్వేయర్ కలెక్టర్ కి రిపోర్టు సమర్పించలేదని అడిగినాను అట్టి కాపీని ఇచ్చుటకు నిరాకరించినారనీ తెలిపారు. పంట వేసుకొనుటకు దారి లేక పంట వేయలేక అధికారుల చుట్టూ తిరిగి శారీరకంగాను ఆర్థికంగానూ చాలా ఇబ్బందులకుగురి అవుతున్నాను. చివరికి మానసిక ఒత్తిడితో పక్షవాతం వచ్చిందని పేర్కొన్నారు. పొలానికి వెళ్ళుటకు దారి ఆక్రమించిన వారి కంచెను తొలగించి తనకు న్యాయం కలిగించాలని చేసిన దరఖాస్తును ఆర్డిఓ కొత్తగూడెంనకు ఎండార్స్మెంట్ చేశారు.ముఖ్యమంత్రి నిర్వహిస్తున్న ప్రజావాణికి మన జిల్లా నుండి 144 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ చెప్పారు. దరఖాస్తుదారులకు నోటీసు జారీ చేయాలని చెప్పారు. అట్టి నోటీస్ లో ఏడు రోజుల్లోగా జారీ చేసిన నోటీస్ ఆధారంగా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి నివేదికలు అందచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుసూదన్ రాజు, డిఆర్ఓ రవీంద్రనాథ్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమాజంలో సామజిక ఆర్థిక రాజకీయ లింగ అసమానతల పై నా శిష్యుడు శ్రీశైలం న్యాయవాదిగా ఈ సమాజంలో జరుగుతున్న అన్యాయ లపై రాసిన వేదభూమిలో అనే పాటలో భారత్ సోషల్ మీడియా ఫేమ్ బర్రెలక్క అలియాస్ శిరీష నటించడం యావత్ మహిళా లోకానికి స్ఫూర్తి అని ఉస్మానియా మరియు తెలంగాణ విశ్వసవిద్యాలయాల మాజీ డీన్ ఫాకల్టీ అఫ్ లా ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ అన్నారు సోమవారం అర్ట్స్ కాలేజీ ఎదురుగా వేదభూమిలో అనే పాటను ఆవిష్కరించారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు నిజాయితీకీ నిబద్దత కు మారు పేరు అయినా మమ్మల్ని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్కర్నూల్ నుండి బర్రెలక్క ను వరంగల్ నుండి నన్ను ఇండిపెండెంట్ అభ్యర్థులు గా గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు నాగర్కర్నూల్ నుండి బర్రెలక్క ను వరంగల్ నుండి నన్ను పార్లమెంట్ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థులు గా గెలిపించండి ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి

- తెలంగాణ వీణ/ఓయూ

## అన్యాయం జరిగిన కార్మికులకు నేను అండగా ఉంటా...

**-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్...**




**తెలంగాణ వీణ/కుత్బుల్లాపూర్:** జీడిమెట్ల ఇండస్ట్రియల్ ఏరియా లో "కెమిక్ లైఫ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీలో సర్వేశ్వరరావు అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి పనిచేసేవారు, కొన్ని అనివార్య కారణాలవల్ల కంపెనీ మానేయడం జరిగింది... సర్వేశ్వర్ రావు అనే కార్మికుడికి రావలసిన గత సంవత్సరం నవంబర్ నెల పని చేసిన వేత్తనం ఇవ్వకపోవడంతో పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని అడిగి విసుగు చెందిన కార్మికుడు తనకు తెలిసిన వారి ద్వారా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన ఆఫీస్ వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు..వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి రావాల్సిన నవంబర్ నెల జీతం16500/- రూపాయలను ఇప్పించారు... కార్మికుడు మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.శ్రీనివాస్ చారి.మనోజ్ కుమార్.అనిల్ కుమార్.సుదర్శన్.జగన్ తదితరులు పాల్గొన్నారు.

## బల్మూరి వెంకట్, మహేశ్ కుమార్ గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక...



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** ఎమ్మెల్యే కోటాలో ఖాళీ అయిన రెండు స్థానాలకు ఎమ్మెల్సీలుగా బల్మూరి వెంకట్, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ ఎన్నికలకు దూరంగా ఉండటంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఇద్దరు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎమ్మెల్సీ పదవులకు ఇతర పార్టీల నుంచి ఎవరూ నామినేషన్లు దాఖలు చేయకపోవడంతో వీరిద్దరూ ఎన్నిక అయినట్లు అసెంబ్లీ సెక్రటరీ నరసింహాచార్యులు సోమవారం ప్రకటించారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీగా ఎన్నికైన బల్మూరి వెంకట్ ధృవీకరణ పత్రం తీసుకునేందుకు అసెంబ్లీకి అభిమానులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా వెళ్లారు. ఎమ్మెల్సీలుగా ఎన్నికైన మహేష్ గౌడ్, వెంకట్‌లకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

### ఆక్రమణకు గురవుతున్న కలరాయనగూడెం రెవెన్యూ భూమిని ఆపాలని కలెక్టర్‌కు వినతి




**తెలంగాణ వీణ/ఏలూరు జిల్లా:** లింగపాలెం మండలం కలరాయనగూడెం గ్రామంలోని పోరంబోకు రెవెన్యూ భూమిని గుత్తా. సత్యనారాయణ అనే వ్యక్తి, కొంత మంది ప్రభుత్వ అధికారుల అండతో ఆక్రమించాలని ప్రయత్నం చేస్తున్న నేపథ్య ంలో... కలరాయనగూడెం పంచాయతీ సర్పంచ్ చల్లగుళ్ళ రవిబాబు,ఆధ్వర్యంలో కలరాయనగూడెం గ్రామస్తులు ఈరోజు ఏలూరు జిల్లా కలెక్టర్ వారిని కలసి రెవెన్యూ భూమి ఆక్రమమణను అడ్డుకుని కలరాయనగూడెం ప్రజలకు న్యాయం చేయాలని వినతిపత్రం సమర్పించారు.కలరాయనగూడెం పంచాయతీ సర్పంచ్ చల్లగుళ్ళ. రవిబాబు చొక్కా ఇస్త్రయ్య మరియు కలరాయనగూడెం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### ఘనంగా బైరి నవీన్ గౌడ్ జన్మదిన వేడుకలు

**జన్మదిన వేడుకల్లో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే**







**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఉప్పల్ నియోజకవర్గం కాప్రా డివిజన్ యువ నాయకుడు, బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్టు ప్రతినిధి బైరి నవీన్ గౌడ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కాప్రా డివిజన్ సాయిరాం నగర్ బస్తీ దవాఖాన వద్ద ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కాప్రా డివిజన్ బైరి నవీన్ గౌడ్ యువసేనసభ్యులు, బి ఎల్ ఆర్ టీం,కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ఐదు డివిజన్లల ప్రజలకు అందుబాటులోకి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం

**- ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డి**

**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఉప్పల్ నియోజకవర్గం లోని ఉప్పల్ సర్కిల్ ఐదు డివిషన్లు ,రామాంతపూర్ ,హబ్సిగుడా ,ఉప్పల్ ,చిలుకానగర్,నాచారం పరిధిలోని ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించేందుకు ,అవసరమైన కార్యక్రమాలు, రూపొందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్టు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి,ఉప్పల్ సర్కిల్ పరిధి లోని ఐదు డివిషన్ల పరిధిలోని ప్రజల సమస్యల పరిస్కారం కోసం ప్రజలకు అందు బాటులో ఉండేవిధముగా ఈ కార్యాలయాన్ని ప్రారంభించామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్నానాగేశ్వరావు, చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ,నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజేన్ శేకర్,డివిజన్ ప్రెసిడెంట్లు ,ముఖ్యనాయకులు , మహిళ నాయకురాలు ,కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# అరుదైన రికార్డుకు చేరువలో అశ్విన్.. హైదరాబాద్‌లోనే సాధిస్తాడా..?



టీమిండియా ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్ కోసం సిద్ధమవుతున్నాడు. ఈ సిరీస్‌లో అతడు 500 వికెట్ల మైలురాయికి పది వికెట్ల దూరంలో ఉన్నాడు. స్పిన్‌కు అనుకూలించే భారత పిచ్‌లలో అశ్విన్‌కు ఇదేం పెద్ద విషయం కాదు. ఈ రికార్డుతో పాటు అశ్విన్ మరో అరుదైన ఘనతను సొంతం చేసుకోబోతున్నాడు. ఈ సిరీస్‌లో గనక అశ్విన్.. ఏడు వికెట్లు తీస్తే భారత్ – ఇంగ్లండ్ మధ్య అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో ఇండియా నుంచి అగ్రస్థానంలో నిలుస్తాడు.భారత్ – ఇంగ్లండ్ మధ్య ఇప్పటివరకూ జరిగిన టెస్టులలో ఇండియా నుంచి అత్యధిక వికెట్లు తీసిన ఘనత భగవత్ చంద్రశేఖర్ పేరిట ఉంది. చంద్రశేఖర్.. 38 ఇన్నింగ్స్‌లో 95 వికెట్లు తీశాడు. ఇందులో ఐదు వికెట్ల ప్రదర్శన ఎనిమిది సార్లు నమోదుచేశాడు. ఈ జాబితాలో రెండో స్థానంలో అనిల్ కుంబ్లే ఉన్నాడు. జంబో.. ఇంగ్లండ్‌పై 92 వికెట్లు పడగొట్టాడు. ఆ తర్వాత స్థానంలో రవిచంద్రన్ అశ్విన్.. 35 ఇన్నింగ్స్‌లలో బౌలింగ్‌కు వచ్చి 88 వికెట్లు తీశాడు. ఐదు వికెట్లు తీస్తే కుంబ్లేను దాటే అవకాశముండగా 8 వికెట్లు పడగొడితే అగ్రస్థానంలో ఉంటాడు.ఇరు దేశాల మధ్య అత్యధిక వికెట్లు తీసిన జాబితాలో ఇంగ్లండ్ బౌలర్ జేమ్స్ అండర్సన్ అందరికంటే ముందున్నాడు. ఈ వెటరన్ పేసర్.. 66 ఇన్నింగ్స్‌లో ఏకంగా 139 వికెట్లు సాధించాడు. ఈ సిరీస్‌లో 8 వికెట్లు పడగొడితే భారత్ నుంచి అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచే అశ్విన్.. 12 వికెట్లు పడగొడితే వంద వికెట్లు తీసిన బౌలర్‌గా నిలుస్తాడు. ఒకవేళ హైదరాబాద్ వేదికగా ఈనెల 25 నుంచి జరుగబోయే టెస్టులోనే ఇది సాధిస్తే అశ్విన్.. అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో అగ్రస్థానంతో పాటు ఐదు వందల వికెట్ల మైలురాయిని కూడా దాటేస్తాడు. మరి అశ్విన్ ఈ ఘనతను ఉప్పల్‌లోనే సాధించాలని భాగ్యనగర అభిమానులు కోరుకుంటున్నారు.


## ఐపీఎల్ 17వ సీజన్ ముహూర్తం ఫిక్స్.. ఆ రోజే టోర్నీ షురూ..!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ సీజన్ కోసం అతృతగా ఎదురుచూస్తున్న అభిమానులకు గుడ్‌న్యూస్. ప్రతిష్ఠాత్మక ఈ టోర్నీని మార్చి 22 వ తేదీన ప్రారంభించేందుకు బీసీసీఐ ముహూర్తం ఫిక్స్ చేసింది. త్వరలోనే 17వ సీజన్ నిర్వహణ తేదీలపై అధికారిక ప్రకటన మాత్రం చేయనుంది.అయితే.. మార్చిలోనే సార్వత్రిక ఎన్నికలు ఉండడంతో ఎలక్షన్ డేట్స్ వచ్చాకే ఐపీఎల్ టోర్నీ తేదీలను వెల్లడించాలని బీసీసీఐ భావిస్తోంది. మరోవైపు ఎన్నికల నేపథ్యంలో టోర్నీని విదేశాల్లో నిర్వహిస్తారనే వార్తలు మీడియాలో వైరల్ అవుతున్నాయి. కానీ, బీసీసీఐ మాత్రం భారత్‌లోనే టోర్నీ జరిపేందుకు మొగ్గు చూపుతోంది.



## ముంబై మారథాన్‌లో విషాదం.. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ మృతి

ముంబైలో జరిగిన టాటా మారథాన్ 2024 పరుగు విషాదంగా మారింది. ఆదివారం సందడిగా మొదలైన ఈ పరుగులో ఇద్దరు కన్నుమూశారు. మృతులను కోల్‌కతాకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సుప్రదీప్ బెనర్జీ, ముంబైకి చెందిన 74 ఏండ్ల రన్నర్ రాజేంద్ర బోరాలుగా గుర్తించారు. అంతేకాదు డీహైడ్రేషన్ కారణంగా మరో 22 మంది ఆస్పత్రి పాలయ్యారు.రెగ్యులర్‌గా టాటా మారథాన్‌లో పాల్గొనే సుప్రదీప్.. హాజి అలీ జంక్షన్ దగ్గర ఒక్కసారిగా కుప్పకూలి ప్రాణాలు విడిచాడు. ఆ కాసేపటికే మరైన్ డ్రైవ్‌లోని పిజ్జా పాయింట్ వద్ద కిందపడిపోయిన రాజేంద్ర మరణించాడు. డీహైడ్రేషన్ కారణంగానే ఈ ఇద్దరూ ప్రాణాలు కోల్పోయారని నిర్వాహకులు తెలిపారు. అయితే.. మారథాన్ పరుగులో పాల్గొనే రన్నర్లకు సరైన ఏర్పాట్లు చేయలేదని పలువురు నిర్వాహకులపై మండిపడుతున్నారు.



## వరల్డ్ క్వాలిఫికేషన్ టోర్నీకి స్టార్ బాక్సర్లు.. వీళ్ల పంచ్‌కు తిరుగుందా..?



ఆసియా ఒలింపిక్ క్వాలిఫయర్‌లో భారత షూటర్ల స్ఫూర్తితో బాక్సర్లు ప్యారిస్ ఒలింపిక్స్ బెర్తుపై గురి పెట్టనున్నారు. ఫిబ్రవరిలో ఇటలీలో జరుగబోయే మొదటి వరల్డ్ క్వాలిఫికేషన్ టోర్నమెంట్ లో తొమ్మిది మంది బాక్సర్లు పంచ్ పవర్ చూపించేందుకు సిద్ధమవతున్నారు. ఈ టోర్నీ కోసం సోమవారం భారత బాక్సింగ్ సమాఖ్య 9 మందితో కూడిన బృందాన్ని ప్రకటించింది.ఆరుసార్లు ఆసియా చాంపియన్‌షిప్ మెడలిస్ట్ శివ థాపా, కామన్‌వెల్త్‌లో కంచు మోత మోగించిన జైస్మిన్ లంబోరియాలు ఈ లిస్ట్‌లో ఉన్నారు. వీళ్లతో పాటు అంకుశిత బొరో(66 కిలోలు), నేషనల్ చాంపియన్ లక్ష్య చాహర్(80 కిలోలు), సంజీత్ కుమార్(92 కిలోలు), నరేందర్ బెర్వాల్(92 ప్లస్ కేజీ), మహ్మద్ హుసాముద్దీన్(57 కిలోలు), దీపక్ భోరియా(51 కేజీ), నిషాంత్ దేవ్(71 కేజీ)లు చోటు దక్కించుకున్నారు. థాపా 63.3 కిలోల విభాగంలో, లంబోరియా 60 కిలోల విభాగంలో పోటీపడనున్నారు. ఇటలీలోని బస్టో అర్సీజియోలో ఫిబ్రవరి 29 నుంచి మార్చి 12 వరకూ ఈ టోర్నీ జరుగనుంది.

## దక్షిణాఫ్రికా టీ20లో హడలెత్తిస్తున్న జూనియర్ మలింగ.. హ్యాట్రిక్ మిస్ అయ్యాడిలా...



అంతర్జాతీయ క్రికెట్‌లో యార్కర్ల కింగ్ అనగానే ఫ్యాన్స్‌కు మొదట గుర్తొచ్చే పేరు లసిత్ మలింగ. ఈ శ్రీలంక మాజీ పేసర్ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ముంబై ఇండియన్స్ తురుపుముక్కగా వెలుగొందాడు. ప్రస్తుతం మలింగ ముంబై బౌలింగ్ కోచ్‌గా సేవలందిస్తుండగా.. దక్షిణాఫ్రికా 20 రెండో సీజన్‌లో ముంబై జట్టు తరఫున జూనియర్ మలింగ అదరగొడుతున్నాడు.శ్రీలంకకు చెందిన నువాన్ తుషార అచ్చం మలింగను తలపిస్తున్నాడు. ఎంఐ కేప్ టౌన్ తరఫున ఆడుతున్న ఈ పేసర్ కొద్దిలో హ్యాట్రిక్ మిస్ అయ్యాడు. ఆ వీడియో నెట్టింట్లో వైరల్ అవుతోంది. బొలాండ్ పార్క్‌లో పార్ల్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో తుషార బుల్లెట్ లాంటి బంతులతో బెంబేలెత్తించాడు. డేంజరస్ జోస్ బట్లర్‌ను ఫుల్ లెంగ్త్ యార్కర్‌తో బౌల్డ్ చేసిన తుషార.. బంతికే స్లో డెలివరీతో ఫాబియన్ అలెన్‌ను వెనక్కి పంపి హ్యాట్రిక్‌పై నిలిచాడు.

## అయోధ్యలో సచిన్.. ప్రాణ ప్రతిష్ఠ వేడుకకు హాజరైన క్రికెట్ దిగ్గజాలు



అయోధ్యలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ నేపథ్యంలో దేశమంతా రామనామ స్మరణతో మార్మోగిపోతోంది. రాముడి విగ్రహాన్ని కండ్లారా చూసేందుకు సినీ, రాజకీయ, క్రీడా దిగ్గజాలు అయోధ్యకు పోటెత్తుతున్నారు. భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ అయోధ్య చేరుకున్నాడు. సోమవారం ముంబై నుంచి అయోధ్యకు విమానంలో బయల్దేరిన సచిన్ మహర్షి వాల్మీకి విమానాశ్రయంలో దిగాడు. అక్కడ ఈ లెజెండరీ క్రికెటర్‌కు ఘన స్వాగతం లభించింది.అనంతరం సచిన్ కారులో కొత్తగా నిర్మించిన రామ మందిరానికి వెళ్లాడు. మధ్యాహ్నం 12:20 గంటలకు జరిగే బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో మాస్టర్ బ్లాస్టర్ పాల్గొననున్నాడు.

## క్వార్టర్ ఫైనల్స్‌కు బోపన్న జోడీ



ప్రతిష్టాత్మక ఆస్ట్రేలియా ఓపెన్‌లో భారత – ఆస్ట్రేలియా జోడీ రోహన్ బోపన్న – మాథ్యూ ఎబ్డెన్‌లు క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు. రెండో సీడ్ బోపన్న జోడీ.. 7–6 (10–8) 7–6 (7–4) తేడాతో వెస్లీ కూల్హాఫ్ (డచ్) – నికోలా మెక్టిక్ (క్రొయేషియా) జోడీని ఓడించింది. వరుస సెట్లలో గెలిచిన బోపన్న జోడీ.. ఈ విజయంతో క్వార్టర్ ఫైనల్స్‌లో ఆరో సీడ్ అర్జెంటీనా ద్వయం మ్యాగ్జిమో గొంజాలెజ్ – ఆండ్రెస్ మోల్తెనిలను ఢీకొననుంది.సీజన్ ఆరంభ టోర్నీ అయిన ఆస్ట్రేలియా ఓపెన్‌లో భాగంగా మహిళల సింగిల్స్‌లో సంచలన ఫలితాలు వెలువడ్డాయి. 18వ సీడ్ అజరెంకా.. 6–4 (6–8) 6–4 తేడాతో ఉక్రెయిన్‌కు చెందిన డయాన యస్ట్రెమస్క చేతిలో ఓడింది. సుమారు రెండుగంటలకు పైగా సాగిన ఈ పోరులో డయానా సూపర్ డూపర్ ఆటతో తన కెరీర్‌లో తొలిసారి గ్రాండ్‌స్లామ్ టోర్నీ క్వార్టర్స్‌లో అడుగిడింది. చెక్ రిపబ్లిక్ టీనేజ్ సంచలనం నొస్కోవా.. క్వార్టర్స్‌కు చేరింది. ఎలీనా స్వితోలినా గాయం కారణంగా తప్పుకోవడంతో నొస్కోవా క్వార్టర్స్‌కు అర్హత సాధించింది.

## ప్రపంచకప్ స్క్వాడ్‌లో పంత్, ఇషాన్.. ఆ ఇద్దరూ రేసులోనే

పొట్టి ప్రపంచకప్ ముందు టీమిండియా ఆఖరి టీ20 సిరీస్ ఆడేసింది. ఆ సిరీస్‌లో యువ క్రికెటర్లు ఇషాన్ కిషన్, రిషభ్ పంత్‌లకు చోటు దక్కకపోవడంతో.. వాళ్లకు టీ20 వరల్డ్ కప్ జట్టులో చాన్స్ లేనట్టేననే వార్తలు వ్యాపించాయి. ఈ నేపథ్యంలో భారత హెడ్‌కోచ్ రాహుల్ ద్రవిడ్ టీ20 వరల్డ్‌కప్ స్క్వాడ్‌పై హింట్ ఇచ్చాడు.కుర్రాళ్లు ఇషాన్, పంత్‌లు తమ దృష్టిలో ఉన్నారని అన్నాడు. ఇక వికెట్ కీపర్ల విషయానికొస్తే కేఎల్ రాహుల్‌తో పాటు సంజూ శాంసన్ పేర్లు తమ పరిశీలనలో ఉన్నాయని ద్రవిడ్ తెలిపాడు. 'మాకు వికెట్ కీపింగ్ ఆప్షన్లు చాలా ఉన్నాయి. అఫ్గనిస్థాన్ సిరీస్‌లో ఆడిన సంజూ శాంసన్, జితేశ్ శర్మలతో పాటు రాహుల్, రిషభ్ పంత్, ఇషాన్ కిషన్‌లు టీ20 వరల్డ్ కప్ టోర్నీకి అందుబాటులో ఉన్నారు. అయితే.. టీ20 ప్రపంచకప్ పోటీలకు కొన్ని నెలలు ఉంది. ఆలోపు ఉత్తమ కీపర్లను ఎంపిక చేస్తాం' అని ద్రవిడ్ వెల్లడించాడు.




## రెండు సార్లు చాంపియన్‌కు చుక్కెదురు.. క్వార్టర్స్‌లో చెక్ రిపబ్లిక్ టీనేజర్

ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో సంచలనాల పరంపర కొనసాగుతోంది. వరల్డ్ నంబర్ 1 ఇగా స్వియాటెక్ మూడో రౌండ్‌లోనే వెనుదిరగగా.. తాజాగా రెండు సార్లు చాంపియన్ విక్టోరియా అజరెంకకు చుక్కెదురైంది. నాలుగో రౌండ్‌లో 93వ ర్యాంకర్ డయానా యస్ట్రెమస్క చేతిలో అజరెంక ఓటమి పాలైంది.సోమవారం 2 గంటల 7 నిమిషాల పాటు సాగిన మ్యాచ్‌లో ఉక్రెయిన్ క్రీడాకారిణి డయాన సంచలన ఆటతో చెలరేగింది. తొలి సెట్‌నుంచి దూకుడుగా ఆడిన డయాన 7–6(6), 6–4తో అజరెంకను మట్టికరిపించి తొలిసారి గ్రాండ్‌స్లామ్ క్వార్టర్స్‌లో అడుగు పెట్టింది.



## బ్రేక్ ఈవెన్ కంప్లీట్ చేసుకున్న 'నా సామి రంగ'.. లాభాల బాటలో డిస్ట్రిబ్యూటర్‌లు




టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగార్జుననటించిన తాజా చిత్రం నా సామి రంగ . కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని డైరెక్ట్ చేసిన ఈ చిత్రంలో అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా.. అల్లరి నరేశ్, రాజ్ తరుణ్ కీలక పాత్రలు పోషించారు. సంక్రాంతి కానుకగా జనవరి 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం మంచి వసూళ్లతో దూసుకెళ్తోంది. నాగార్జునకు చాలా కాలం తర్వాత మళ్లీ సరైన హిట్టు పడ్డట్టు సినిమా చూసిన ప్రేక్షకులు చెబుతున్నారు. ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం బ్రేక్ ఈవెన్‌ను కంప్లీట్ చేసుకుంది.జనవరి 14న భారీ అంచనాలతో రిలీజైన ఈ సినిమా అంచనాలు మించి కలెక్షన్లు సాధిస్తున్నది. తొలిరోజు నుంచి భారీ కలెక్షన్‌లు రాబడుతున్న ఈ సినిమా.. 8 రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ.44.8 కోట్ల గ్రాస్ వసూళ్లు (సుమారు రూ.21కోట్ల నెట్) రాబట్టింది. ఈ సందర్భంగా బ్రేక్ ఈవెన్‌ను కూడా పూర్తి చేసుకుంది. తాజాగా ఈ సినిమా లాభాల్లోకి అడుగుపెట్టింది. ఈ విషయాన్ని మేకర్స్ వెల్లడించారు. కొరియోగ్రాఫర్‌గా ఫేమస్ అయిన విజయ్ బిన్నీ.. 'నా సామిరంగ' మూవీతో దర్శకుడిగా మారాడు. ఫస్ట్ మూవీతోనే మెప్పించారు.

## మహేశ్‌బాబు ఫ్యాన్స్‌కు కిక్కిచ్చే అప్‌డేట్.. ఎస్‌ఎస్‌ఎంబీ29 క్రేజీ న్యూస్

రీసెంట్‌గా గుంటూరు కారం సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్‌బాబు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో ఎస్‌ఎస్‌ఎంబీ 28గా తెరకెక్కిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. ఈ మూవీ రిలీజైన తర్వాత మరోవైపు మహేశ్ బాబు ఎస్‌ఎస్‌ఎంబీ 29తో బిజీ అవబోతున్నాడని ఇప్పటికే వార్తలు ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తున్నాయి. తాజాగా ప్రిన్స్ అభిమానులకు మంచి కిక్కిచ్చే అప్‌డేట్ బయటకు వచ్చింది.ఎస్‌ఎస్‌ఎంబీ 29కు సంబంధించి డైరెక్టర్ ఎస్‌ఎస్ రాజమౌళి ప్రీ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసినట్టు ఇన్‌సైడ్ టాక్. ఈ ఏడాది ఉగాది నుంచి రెగ్యులర్ షూటింగ్ కూడా మొదలు కానుందట. అంతేకాదు ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా రాబోతున్న ఎస్‌ఎస్‌ఎంబీ 29 స్క్రిప్ట్ వర్క్ పూర్తి చేశానని, ఇందులో పాపులర్ హాలీవుడ్ యాక్టర్ కూడా నటించే అవకాశాలున్నాయని రైటర్ విజయేంద్రప్రసాద్ హింట్ కూడా ఇచ్చేశారు. ఈ చిత్రాన్ని 2026 ఉగాది కానుకగా విడుదల చేయనున్నట్టు సమాచారం.యాక్షన్ డ్రామా నేపథ్యంలో అంతర్జాతీయ స్థాయిలో తెరకెక్కించబోతున్న ఈ మూవీలో హిందీ యాక్టర్లతోపాటు వరల్డ్‌వైడ్‌గా ఉన్న స్టార్ యాక్టర్లను తీసుకోవాలని ప్లాన్ చేస్తున్నట్టు ఇప్పటికే నెట్టింట వార్తలు షికారు చేస్తున్నాయి. ఇదే నిజమైతే జక్కన్న నుంచి మరో గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్ రావడం పక్కా అయిపోయినట్టేనంటున్నారు సినీ జనాలు. ఎస్‌ఎస్‌ఎంబీ 29 కోసం



రామోజీఫిలిం సిటీలో ఏకంగా రూ.100 కోట్ల ఖర్చుతో భారీ సెట్‌లో షూటింగ్‌కు ప్లాన్ చేస్తున్నారని.. ఫిలింనగర్ సర్కిల్‌లో వార్తలు రౌండప్ చేస్తున్నాయి. ఈ సెట్‌లోనే అగ్రభాగం షూటింగ్ జరుగనుండగా.. మిగిలిన భాగాన్ని ఆఫ్రికా, యూరప్‌లో ప్లాన్ చేస్తున్నట్టు సమాచారం.

## తెలుగు తెరపై శ్రీరాముడిగా మెప్పించిన స్టార్స్..!

రామకథతో వచ్చిన తొలి సినిమా 'శ్రీరామ పాదుకా పట్టాభిషేకం'. 1932లో ఈ సినిమా విడుదలైంది. ఈ చిత్రంలో యడవల్లి సూర్యనారాయణ రాముడి పాత్రలో కనిపించారు. ఈయన రంగస్థల కళాకారుడు.. తొలితరం తెలుగు సినీ నటుడు. ఆ తర్వాత కొంత మంది రాముడి పాత్రను పోషించినా తెలుగు నాట మాత్రం రాముడు అంటే నందమూరి తారక రామారావే గుర్తుకువస్తారు. వెండితెర శ్రీరాముడిగా ప్రేక్షకుల మదిలో చిరస్థాయిగా చెరగని ముద్రను వేసుకున్నారు ఎన్టీఆర్. రాముడు అంటే ఇలాగే ఉంటాడా అన్నట్లు ఆ పాత్రలో ఇమిడిపోయారాయన. తన నటనతో నవరసాలు పండించారు. సీతాదేవి ఘట్టంలో విషాదాన్ని, రావణ సంహారంలో కోపాన్ని, మహారాజుగా శాంతాన్ని.. ఇలా సందర్భానుసారం పాత్రలో తనదైన నటకౌశలాన్ని ఒలకించి ఔరా అనిపించారు. 'సంపూర్ణ రామాయణం', 'శ్రీరామ పట్టాభిషేకం',



'రామాంజనేయ యుద్ధం' తదితర సినిమాల్లో రాముడి పాత్రలో నటించి ప్రేక్షకులను అలరించారు ఎన్టీఆర్. ఎన్టీఆర్ తర్వాత రాముడిగామెప్పించిన నటుడు హరనాథ్. ఎన్టీఆర్ దర్శకత్వంలోనే వచ్చిన 'సీతారామ కల్యాణం' సినిమాతోపాటు 'శ్రీరామ కథ' చిత్రంలోనూ హరనాథ్ రాముడిగా నటించారు. 'లవకుశ' సినిమాలో లక్ష్మణుడిగా మెప్పించిన కాంతారావు 'వీరాంజనేయ'తోపాటు పలు చిత్రాల్లో రాముడి పాత్రలో నటించారు. అయితే ఎన్టీఆర్, కాంతారావు కంటే ముందే అక్కినేని నాగేశ్వర్‌రావు 'సీతారామ జననం' సినిమాలో రాముడి పాత్రతో తెరంగేట్రం చేశారు. శ్రీరాముడిగా శోభన్‌బాబు గురించి కూడా ప్రత్యేకంగా చెప్పుకోవచ్చు. ఎన్టీఆర్ తర్వాత 'సంపూర్ణ రామాయణం'లో శ్రీరాముడిగా నటించారీ అలనాటి సోగ్గాడు. శోభన్‌బాబు తర్వాత బాపు దర్శకత్వంలో వచ్చిన మరో రామాయణ గాథ 'సీతా కల్యాణం'. ఈ చిత్రంలో జయప్రద సీతగా నటిస్తే మళయాల నటుడు రవి శ్రీరాముడిగా మెప్పించారు. ఉత్తరాదివారికి అయోధ్య ఎలాగో.. దక్షిణాదివారికి భద్రాచలం అంతే.ఇక భద్రాచలం నేపథ్యంలో తెరకెక్కిన ఎన్నో సినిమాలు వెండితెరను రామమయం చేశాయి.

## రామ మందిరం కోసం ఎన్నో ఏండ్ల నుంచి ఎదురుచూస్తున్నా : రామ్ చరణ్




అయోధ్య రామాలయ ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధమైంది. కోట్లాది మంది ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న తరుణం రానేవచ్చింది. మరికొన్ని గంటల్లోనే అయోధ్యలో రామ మందిరం ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరగబోతోంది. ఈ కార్యక్రమాన్ని కనులారా వీక్షించేందుకు యావత్ భారతావనితో పాటు దేశం నలుమూలల నుంచి సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు ఇప్పటికే అయోధ్యకు చేరుకున్నారు. ఇక టాలీవుడ్ నుంచి మెగాస్టార్ చిరంజీవి ప్రాణ ప్రతిష్ఠ కోసం అయోధ్య చేరుకున్నారు. భార్య సురేఖ, కుమారుడు, మెగా పవర్ స్టార్ రామ్ చరణ్‌తో కలిసి హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో అయోధ్య వెళ్లారు.అయోధ్య చేరుకున్న అనంతరం రామ్‌చరణ్ మీడియాతో మాట్లాడారు. రామ మందిరం కోసం ఎన్నో ఏండ్ల నుంచి ఎదురుచూస్తున్నా. ఈ మహత్తర కార్యంలో భాగం కావడం సంతోషంగా ఉందని రామ్ చరణ్ తెలిపాడు. దీనిపై చిరంజీవి మాట్లాడుతూ.. చరిత్రలో గుర్తుండిపోయే రోజు ఇది. ఇందులో భాగం కావడం అరుదైన అవకాశంగా భావిస్తున్నా. నేను ఆంజనేయుడి భక్తుడిని. ఆయనే స్వయంగా నాకు ఆహ్వానం పంపించినట్లు అనిపించింది అని చిరు తెలిపాడు.

## 'వ్యూహం' మరింత ఆలస్యం.. సెన్సార్ సర్టిఫికెట్‌పై సస్పెన్షన్ పొడిగించిన హైకోర్టు

ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మ దర్శకత్వంలో రూపొందిన 'వ్యూహం' సినిమా సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ సస్పెన్షన్‌ను తెలంగాణ హైకోర్టు మరోసారి పొడిగించింది. మరో మూడు వారాల పాటు సస్పెండ్ చేస్తున్నట్లు తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. 'వ్యూహం' సినిమాలో ఉన్న అభ్యంతరకర సన్నివేశాలను తొలగించి మరోసారి రివ్యూ చేయాలని సెన్సార్ బోర్డు నిపుణుల కమిటీని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. కొత్త సెన్సార్ సర్టిఫికెట్ జారీ విషయంలో మూడు వారాల్లోపు నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు స్పష్టం చేసింది.వాస్తవానికి గత ఏడాది ఈ సినిమా విడుదల కావాల్సి ఉండగా.. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈ సినిమాపై హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ సినిమా రాజకీయంగా తమను కించపరిచే విధంగా, తమ ప్రతిష్టతకు భంగం కలిగించే విధంగా ఉందంటూ నారా లోకేష్ పిటిషన్‌లో పేర్కొన్నాడు. అయితే ఈ పిటిషన్‌ను విచారించిన సింగిల్ బెంచ్ ఈ నెల 11 వరకు విడుదలను నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఈ తీర్పును సవాల్ చేస్తూ నిర్మాత హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఉన్నత న్యాయస్థానం గత బుధవారం విచారణ చేపట్టింది. సినిమా సకాలంలో విడుదల కాకపోవడం వల్ల కోట్లల్లో నష్టం వచ్చిందని నిర్మాత తరఫున న్యాయవాది కోర్టుకు విన్నవించారు. స్పందించిన హైకోర్టు సింగిల్ బెంచ్‌లోనే తేల్చుకోవాలని పిటిషనర్‌కు స్పష్టం చేయడంతో సినిమా విడుదలపై ప్రతిష్టంభన కొనసాగుతుంది.





## నమ్రుతా శిరోద్కర్‌కు స్పెషల్ బర్త్ డే విషెస్ చెప్పిన మహేశ్ బాబు

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు సతీమణి నమ్రతా శిరోద్కర్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. తన యాక్టింగ్‌తో అప్పట్లో కుర్రకారు మనసులను దోచింది. ఇక మహేశ్‌తో వివాహం అనంతరం కెరీర్ కు ఫుల్ స్టాప్ పెట్టిన ఈ అమ్మడు ప్రస్తుతం ఫ్యామిలీతో గడుపుతుంది. ఇక మల్టీటాలెంటెడ్‌గా పేరు తెచ్చుకున్న ఈ భామ పుట్టినరోజు నేడు. నమ్రత శిరోద్కర్ 53వ వసంతంలోకి అడుగుపెడుతున్నారు. మహేశ్ బాబు తన సతీమణికి సోషల్ మీడియా వేదికగా ప్రత్యేక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపాడు.



## సముద్రఖని - ధనరాజ్ 'రామం రాఘవం' ఫస్ట్ లుక్ విడుదల!

కోలీవుడ్ దర్శకుడు, నటుడు సముద్రఖని ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'రామం రాఘవం'. ఈ సినిమాతో టాలీవుడ్ నటుడు ధనరాజ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. స్లేట్ పెన్సిల్ స్టోరీస్ బ్యానర్ పై ప్రభాకర్ ఆరిపాక సమర్పణలో పృథ్వీ పోలవరపు నిర్మిస్తున్నాడు. నేడు అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా ఈ సినిమా నుంచి మేకర్స్ ఫస్ట్ లుక్ ను విడుదల చేశారు. ఇక ఈ ఫస్ట్ లుక్‌ను 22 మంది సినీ ప్రముఖులు విడుదల చేయడం విశేషం.ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ గమనిస్తే.. తండ్రి కొడుకులుగా సముద్రఖని , ధనరాజ్ డైనమిక్ గా కనిపిస్తున్నారు. ఇంటెన్స్ తో కూడిన పోస్టర్ కు విశేష స్పందన లభిస్తోంది. ఇదివరకు ఎప్పుడూ చూడని ఒక తండ్రి కొడుకుల కథను అద్భుతంగా తెరమీద ఆవిష్కరిస్తున్నామని దర్శకుడు ధనరాజ్ కొరనాని తెలిపారు.. ఈ సినిమాలో మోక్ష, హరీష్ ఉత్తమన్, సత్య పృధ్వి, శ్రీనివాసరెడ్డి, చిత్రం శ్రీను, ప్రమోదిని, రాకెట్ రాఘవ, రచ్చ రవి, ఇంటూరి వాసు, తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి విమానం చిత్ర దర్శకుడు శివ ప్రసాద్ యానా కథ ను సమకూర్చగా అరుణ్ చిలువేరు సంగీతం అందిస్తున్నాడు, మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటర్. దుర్గా ప్రసాద్ ఈ సినిమాకు కెమెరామెన్. హైదరాబాద్, చెన్నై, అమలాపురం, రాజమండ్రి, రాజోలు, పరిసర ప్రాంతాల్లో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న 'రామం రాఘవం'తమిళ తెలుగు భాషలలో ఒకేసారి విడుదల కానుంది.





## రిపోర్టర్లు కావలెను

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
S9 TV తెలుగు

తెలుగు లో రాయగల సమర్థత ,
సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న
తెలంగాణ వీణ తెలుగు దినపత్రిక
మీకు సరైన వేదిక

అన్నీ జిల్లాలు , మండలాలు, నియోజకవర్గాల పరిధిలో
పని చేసేందుకు అవకాశం కలిపిస్తోంది.

వివరాల కొరకు సంప్రదించవల్సిన ఫోన్ నెంబర్ లు
91 90525 22626
91 98485 99616

email: telanganaveenaofficial@gmail.com
Website: https://telanganaveena.com/


Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written